పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 33 | శనివారం 3-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై
# జూన్ నాటికి నిర్ణయం

## తక్షణమే నివేదిక ఇవ్వాలని అధికారుల కమిటీకి ఆదేశం..

- 1లోగా ఉద్యోగులకు హెల్త్‌కార్డులు అందజేస్తాం
- రిటైర్డ్ ఉద్యోగులకు వంద రోజుల్లో 6వేల కోట్లు ఇస్తాం..
- 5న తలపెట్టిన దీక్షను ఉపసంహరించుకోండి
- ఉద్యోగ సంఘాల నేతలతో భేటీలో రేవంత్..
- దీక్ష నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు నేతల ప్రకటన



**హైదరాబాద్, మే 2 : మీడియా టుడే**
ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఫిట్‌మెంట్‌పై జూన్ నాటికి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తక్షణమే పీఆర్సీ నివేదిక అందించాలని అధికారుల కమిటీని ఆదేశించారు. శనివారం తన నివాసంలో ఉద్యోగ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను చాలా వరకు పరిష్కరించామన్నారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. పీఆర్సీ సహా నాలుగు అంశాలపై స్పష్టత ఇచ్చిన సీఎం.. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డులను జూన్ 1లోగా అందజేస్తామన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లిస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల బిల్లులు పేరుకుపోయాయని, దీనిపై కసరత్తు చేసి సమస్యల పరిష్కారంలో ముందుకు పోతున్నామని తెలిపారు. ఉద్యోగులు ఈ నెల 5న నిర్వహించ తలపెట్టిన సామూహిక నిరాహార దీక్షలతోపాటు అన్ని రకాల నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకోవాలని కోరారు. దీంతో ఆ కార్యక్రమాలన్నింటినీ ఉపసంహరించు కుంటున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే తొలి నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని, స్వేచ్ఛగా ఉద్యోగ సంఘాల ఎన్నికల నిర్వహణకు అవకాశం కల్పించామని చెప్పారు. ఎంతో కాలం పెండింగ్‌లోఉన్న ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో 67,760 ఉద్యోగ నియామకాలు చేశామన్నారు. ప్రతి రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమై.. సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎస్ వద్ద సమస్యలు పరిష్కారం కాకపోతే డిప్యూటీ సీఎం వద్ద పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో సీఎం నేతృత్వంలో చాలా వరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఉద్యోగ సంఘాల నాయకులు రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

**ఓడీలను రద్దు చేయాలి..**
వైద్య విధాన పరిషత్‌లో 13,100 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. కాగా, 317 జీవోలో స్థానికతకు విరుద్ధంగా మల్టీజోన్ మారిన వారిని స్థానికత ఆధారంగా బదిలీ చేయాలని హైదరాబాద్‌కు చెందిన నీటిపారుదల శాఖ ఇంజనీర్ల సంఘం కోరింది. ఓడీలను రద్దు చేసి.. అందరినీ సాధారణ బదిలీల పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది. ఉద్యోగులు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచితే.. బకాయిలన్నింటినీ వచ్చే ఏడాది లోపు క్లియర్ చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘం నేతలు తెలిపారు సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, వి.లచ్చిరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, చావా రవి, బి.శ్యామ్, జి.శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జి.సదానందం గౌడ్, వి.రవీందర్ రెడ్డి, వి.రాజశేఖర్, సి.మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల డంప్ తీస్తుండగా

# పేలిన ఐఈడీలు

**నలుగురు డీఆర్‌జీ జవాన్ల మృతి**

**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఘటన**



**చర్ల, మే 2 : మీడియా టుడే**
మావోయిస్టులు భూమిలో పెట్టిన డంప్‌ను వెలికి తీస్తుండగా అందులో ఉన్న ఐఈడీలు పేలి నలుగురు డీఆర్‌జీ జవాన్లు మృతి చెందిన ఘటన ఛత్తీస్‌గఢ్‌రాష్ట్రం కాంకేర్, నారాయణపూర్ జిల్లాల సరిహద్దు అడవుల్లో శనివారం మధ్యాహ్నం జరిగింది. లొంగిపో యిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారంతో కేంద్ర బలగాలు కొద్ది రోజులుగా అడవులను జల్లెడ పడుతూ మావోయిస్టుల డంప్‌లను స్వాధీనం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కాంకేర్, నారాయణ పూర్ జిల్లాల సరిహద్దు అడవుల్లో మావోయిస్టుల డంప్ ఉన్నట్లు బలగాలకు సమాచారం అందింది. దీంతో రెండు జిల్లాల డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ చేపట్టి శనివారం ఆ డంప్‌ని గుర్తించాయి. అనంతరం అందులో ఉన్న వస్తువులు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. పక్కనే మరో డంప్ ఉండగా అందులోని వస్తువులను బలగాలు బయటకు తీస్తుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం నలుగురు డీఆర్‌జీ జవాన్లు తీవ్రంగా గాయపడగా.. వారిలో డీఆర్‌జీ ఇన్‌స్పెక్టర్ సుఖ్‌రాం వట్టి, కానిస్టేబుల్ కృష్ణ, సంజయ్ అక్కడే మృతి చెందారు. మరో జవాన్ పరమానంద్ కొర్రామ్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. కాగా గత మార్చి 31 వరకు మావోయిస్టుల వేటలో ఉన్న బలగాలు శనివారం ఆపరేషన్ ఐఈడీ ప్రారంభించాయి. అడవుల్లో ఒక్క మందుపాతర కూడా ఉండకూడదనేది బలగాల లక్ష్యం. ఇందులో భాగంగా లొంగిపోయిన మావోయిస్టుల నుంచి వాటి సమాచారాన్ని తెలుసుకుంటూ వెలికితీసే పనిలో నిమగ్నమవుతున్నాయి. కాగా పేలుడులో చనిపోయిన నలుగురు జవాన్ల మృతదేహాలను కాంకేర్ జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు.

# ఢిల్లీలో జడ్జి ఆత్మహత్య!

**హైదరాబాద్, మే 2 : మీడియా టుడే**
దక్షిణ ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ ప్రాంతంలో జడ్జి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. జడ్జి అమన్ కుమార్ శర్మ (30) మృతదేహాన్ని ఆయన ఇంట్లో చూసిన బంధువు ఒకరు పోలీసులకు సమాచారం అందించారు. నేటి మధ్యాహన్నం 1.45 గంటల సమయంలో తమకు కాల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వారు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. జడ్జి అమన్ కుమార్ శర్మ 2018లో సింబయాసిస్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2019 జూన్ 19న ఢిల్లీ జుడీషియల్ సర్వీసెస్‌లో చేరారు. తన కెరీర్‌లో ఆయన పలు కోర్టుల్లో వివిధ సివిల్, క్రిమినల్ కేసులను డీల్ చేశారు. గతేడాది అక్టోబర్‌లో ఆయన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.

# మోదీ పర్యటన మోగిపోవాలె!

**జన సమీకరణకు జిల్లాలవారీగా ఇన్‌చార్జిల నియామకం**

**సన్నాహక సమావేశాలతో రాంచందర్‌రావు, కిషన్‌రెడ్డి బిజీ**



**హైదరాబాద్ మే 2 మీడియా టుడే**
ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటనను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మూడోసారి ప్రధాని అయ్యాక మొదటిసారి ఆయన ఈ నెల 10వ తేదీన తెలంగాణకు వస్తుండటంతో కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తోం ది. పర్యటనలో భాగంగా ప్రధాని సుమారు రూ.8 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల కు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయ నుండటంతో.. వీటికి భారీగా ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. రాష్ట్రం నలు మూలల నుంచి జన సమీకరణ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధాని పర్యటన కోసం ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాలు, డివిజన్ల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పరేడ్‌గ్రౌ ండ్స్‌లో జరిగే బహిరంగసభకు పెద్దఎత్తున ప్రజలను తరలిం చేందుకు పార్టీ ముఖ్యనాయకు లు ప్రయ త్నాలు చేస్తున్నారు. ఇందు కోసం ఒక్కో జిల్లాకు ఒక సీని యర్ నేతకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాం చందర్‌రావు, కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు ప్రధాని పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. రాంచందర్‌రావు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారి రాష్ట్రానికి వస్తుండటంతో.. ఈ పర్యటనను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకు న్నారు. నేత లు, కార్యకర్తలను సమాయత్తం చేసే పనిలో బిజీగా ఉన్నారు. మోదీ సభ తెలంగా ణలో చరిత్రాత్మకం కాబోతోందని శనివారం ఆయన తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విమర్శలకూ పదును పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మహిళలకు, హిందు వులకు వ్యతిరేకమంటూ 4,6,8 తేదీల్లో సోషల్ మీడి యాలో విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ తెలిపారు.

# డిప్యూటీ సీఎం నివాసానికి ముఖ్యమంత్రి

**శస్త్ర చికిత్స అనంతరం పవన్‌కు బాబు పరామర్శ**

**ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరించిన వైద్యులు**

**తగిన విశ్రాంతి తీసుకొని పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం**

**అమరావతి, మే 2 మీడియా టుడే**
శస్త్ర చికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల డిప్యూటీ సీఎం హైదరాబాద్‌లో అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వైద్యుల సూచన మేరకు ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్ వెళ్లిన సీఎం చంద్రబాబు, పవన్ నివాసానికి వెళ్లారు. చంద్రబాబుకు, పవన్, ఆయన సతీమణి అనా సాదరంగా స్వాగతం పలికారు. పవన్ ఆరోగ్య పరిస్థితి గురించి ముఖ్యమంత్రి వాకబు చేశారు. ఈ సందర్భంగా పవన్ తనకు జరిగిన శస్త్రచికిత్స వివరాలను బాబుకు వివరించారు. 'సైనస్‌ను అశ్రద్ధ చేయడంతో తీవ్ర సమస్యగా పరిణమించి కంటిపై ప్రభావం చూపింది. వైద్యులు తక్షణ చికిత్స అవసరమంటూ ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ(ఫేస్) చేశారు. సర్జరీ తరువాత ఇప్పటికీ ముక్కు వెంబడి కొద్దిపాటి రక్తస్రావం ఉంది. మరో వారం రోజుల్లో సర్దుకుంటుం దని వైద్యులు తెలిపారు. సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో తగిలిన గాయాలను అప్పుడు పట్టించుకోలేదు. అవి ఇప్పుడు బాధిస్తున్నాయి' అని పవన్ వివరించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న వైద్యులు... 'పవన్ కల్యాన్‌కు భుజం దగ్గర మజిల్‌కు ఐదేళ్ల క్రితమే గాయం అయింది. రోటేటర్ కఫ్ ఇంజురీ ఉంది. అప్పుడు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ఇబ్బంది తలెత్తింది. దీనికి శస్త్ర చికిత్స అవసరం' అని తెలిపారు. సీఎం చంద్రబాబు



స్పందిస్తూ... 'ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవ డం అవసరం. వైద్యుల సూచనలు పాటించడం తప్పనిసరి. శస్త్రచికిత్స అనంతరం శాఖాపరమైన రివ్యూలు, ఫైల్స్ పరిశీలనకు కొంత సమయాన్ని నిర్దేశించుకొని ఆ సమయంలోనే చేయండి' అని సూచించారు. తగిన విశ్రాంతి తీసుకొని, పవన్ పూర్తి స్వస్థత పొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు.


# వైద్యులు మానవీయతను
# మరువకూడదు: గవర్నర్ శుక్లా




**హైదరాబాద్ సిటీ, మే 2 మీడియా టుడే**
ఆరోగ్య రంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్యవృత్తిలో ఉన్నవారు సాంకేతికత, పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తూనే మానవీయతను మరువకూడదని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఉస్మానియా వైద్య కళాశాలలో 175వ స్నాతకోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ శుక్లా, మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథులుగా హాజరై వైద్యవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. వైద్యవృత్తి కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదని, అది మానవాళికి సేవ చేయడానికి తీసుకునే పవిత్ర ప్రతిజ్ఞ అని అన్నారు. వైద్యుడిపై రోగికి ఉన్న నమ్మకమే వారికి అతిపెద్ద ఆస్తి అన్నారు. వైద్యులు జ్ఞానం, సాంకేతిక నైపుణ్యంతో పాటు కరుణ, సానుభూతి వంటి మానవీయ విలువలను అలవరచుకోవాలని సూచించారు. ఉస్మానియా వైద్య కళాశాల గొప్పతనాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని, పట్టభద్రులందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని గవర్నర్ ఆకాంక్షించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2027 కల్లా ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, అన్ని రకాల సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి ఉండబోతుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఉన్న ఉస్మానియా నూతన ఆస్పత్రి కలను తమ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.

# రేపు క్యాబినెట్ భేటీ

**హైదరాబాద్, మే 2 మీడియా టుడే**



మంత్రివర్గ సమావేశం ఈ నెల 4న జరగనుంది. సచివాలయంలోని ఆరో అంతస్తులో క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. ఈ దృష్ట్యా అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు తగిన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించారు. సమావేశంలో ప్రధానంగా ఉద్యోగుల పీఆర్సీ, డీఏలు, ఆరోగ్య పథకం, బిల్లుల చెల్లింపు వంటి సమస్యలపై చర్చించే అవకాశముంది. ఆర్టీసీ ఉద్యోగుల పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై సమావేశంలో చర్చించి, స్పష్టతనిస్తారని సమాచారం. గోదావరి పుష్కరాలు, జనగణన వంటి అంశాలూ చర్చకు వచ్చే అవకాశముంది.

# బొల్లారం డివిజన్‌లో ఘనంగా మే డే వేడుకలు

**1000 మంది కార్మికులకు రూ.5 లక్షల భీమా కార్డుల పంపిణీ ప్రారంభం**

**కార్మికుల కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిందే మే డే : కాట శ్రీనివాస్ గౌడ్**



**బొల్లారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 2 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బొల్లారం డివిజన్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదటగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం కార్మిక నాయకుడు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొని సుమారు 1000 మంది కార్మికులకు రూ.5 లక్షల విలువైన ఇన్సూరెన్స్ భీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు పడక గదుల ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఐడియా బొల్లారం పట్టణంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వర ప్రసాద్ రెడ్డి, చంద్ర రెడ్డి లు ఇచ్చిన రూ.6లక్షలు సొంత నిధులతో రూపొందించిన భీమా కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకొని క్రమబద్ధీ కరణకు డబ్బులు చెల్లించిన వారికి న్యాయం జరిగేటట్టు మంత్రులతో మాట్లాడుతామని చెప్పారు. ఐడిఏ బొల్లారానికి మంజూరైన ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రస్తుతం బాచు పల్లిలో నడుస్తుందని దాన్ని బొల్లాంానికి తెస్తామన్నారు. అగ్నిమాపక శాఖలో మంజూరైన మూడు ఎకరాల స్థలాన్ని కొందరు కబ్జా చేశారని వాటిలో పూల్చివేతలు చేయించా మని చెప్పారు. అదే స్థలాన్ని అగ్నిమాపక శాఖ కు మంజూరు చేసే విధంగా మంత్రులతో మాట్లాడుతామన్నారు. హరిత ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ఉచిత తాగునీరు అందించేట్టు జలమండలి అధికారులకు వినతిపత్రం ఇస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోటరీ నగర్‌లో నిలిచిపోయిన డ్రైనేజీ పనులు

**చుట్టూ తిరిగి రావడానికి మండుటెండలో కాలనీ వాసుల నరకయాతన**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : మున్సిపల్ కార్పొరేషన్ 9వ వార్డు పరిధిలోని రోటరీ నగర్ కాలనీలో కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం స్థానికుల పాలిట శాపంగా మారింది.రోడ్ నంబర్ 4లోని ఇంటి నంబర్ 15-6-64/5 సమీపంలో డ్రైనేజీ నిర్మాణం కోసం రోడ్డును తవ్విన కాంట్రాక్టర్, పనులను అర్ధాంతరంగా నిలిపివేసి గాలికి వదిలేశారు. ఈ మండు వేసవిలో రోడ్డుపై పేరుకుపోయిన మట్టి దిబ్బల వల్ల దుమ్ము విపరీతంగా రేగుతూ కాలనీవాసులు శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న గుంతల వల్ల రహదారి పూర్తిగా మూసుకుపోవడంతో, కనీసం నడవడానికి కూడా వీలులేక స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు.?మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో పనులు త్వరగా పూర్తి చేయాల్సింది పోయి, ఇలా రోడ్డును దిగ్బంధం చేయడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర సేవల వాహనాలు కూడా లోపలికి వచ్చే అవకాశం లేకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, ఈ వేసవి తాపం ముగిసేలోపు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని 9వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శభాష్ లతీఫ్ బాయ్  మాజీ ఎంపీ నామ అభినందనలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గర్భిణీ స్త్రీల టెస్ట్‌ల కోసం అలాగే డెలివరీ సమయాల్లో ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్లి హాస్పిటల్‌కు చేర్చుతున్న లతీఫ్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు "శభాష్ లతీఫ్ బాయ్" అంటూ అభినందించారు. మారుమూల గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నామ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సమయంలో కూడా ఖర్చును పట్టించుకోకుండా, తన పంక్చర్ షాప్‌ను నడుపుతూ అవసరమైన వేళల్లో సేవలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నామ స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు లతీఫ్ నామకు తెలిపారు. నామ ట్రస్ట్ ద్వారా వైరా పట్టణం, రూరల్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించడం, నామ తండ్రి ముత్తయ్య పేరుతో గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు వేయించడం, ఆరోగ్య సేవలు వంటి సేవ కార్యక్రమాలను లతీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలో నామ గారు తన నిధుల ద్వారా వైరాకు అందించిన అంబులెన్స్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతోందని, కోవిడ్ సమయంలో కూడా తాను తన ఆటోతో సేవలు అందించానని



వైరా మండలం పరిసర గ్రామాలైన స్టేజి పినపాక, సిరిపురం, కే.జి. సిరిపురం, పూసలపాడు, గౌండ్లపాలెం, నారపనేనిపల్లి, విప్పల మడక, లింగనపాలెం, గరికపాడు, దాచాపురం, సన్నాల లక్ష్మీపురం, ముసలిమడుగు, పుణ్యపురం, పాత పినపాక తదితర గ్రామాల నుండి వైరాకు గర్భిణీలను 24 గంటలు ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్తున్నాని లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, లతీఫ్ లాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు పెరగాలని, భవిష్యత్తులో కూడా లతీఫ్ తన సేవలను మరింత విస్తరించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

**ప్రజలతో మమేకమై అభివృద్ధి సాధించాలి**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి.**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**




**ములుగు ప్రతినిధి 02.05.2026. మీడియా టుడే**

ములుగు జిల్లా.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై సంపూర్ణ సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్డీవో వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరై రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను పి పి టి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, త్వరలో అమలు చేయబోయే మరిన్ని సంక్షేమ పథకాలకు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జనగణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26వ తేదీ నుంచి,మే 10వ తేదీ వరకు జరుగుతున్న సెల్ఫ్ ఎన్యూనరేషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగాలని ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి కోరారు.

**ములుగు మున్సిపల్ చైర్మన్**

ఈ సందర్భంగా చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకురావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు కొత్త బోర్ వేల్స్ ను వేయడం జరిగిందని, ఆరు పాత బోర్వెల్స్ ను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశామని, వేసవికాలం దృష్ట్యా ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 20 వార్డులలోని సమస్యలను స్థానిక కౌన్సిలర్లతో పర్యవేక్షించి పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్, మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ వారసత్వ క్షేత్రం నాగార్జున సాగర్‌లోని 'బుద్ధవనం' ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

**నాగార్జునసాగర్ నియోజక వర్గం,**
**నల్లగొండ జిల్లా 02/05/26 మీడియా టుడే**



ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ వారసత్వ క్షేత్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ఆధ్యాత్మిక శోభనం సంతరించుకుంది. బుద్ధ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్,పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీ టిడిసి) చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధుడి పాదాల వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం వందన సమర్పణతో పుష్పాంజలి ఘటించారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బౌద్ధ సంప్రదాయబద్ధంగా ప్రార్థనలు నిర్వహించి ధ్యానం చేశారు.ఈ సందర్భంగా బౌద్ధమత ప్రాశస్త్యాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రాంగణమంతా దీపాలతో అలంకరించడంతో బుద్ధవనం దేదీప్యమానంగా వెలిగిపోయింది.ఈ వేడుకల్లో సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, టీజీటీడీసీ ఎండీ గౌతమి,డైరెక్టర్ ఆఫ్ టూరిజం లక్ష్మణ్ రంజిత్ నాయక్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య,ఇతర అధికారులు,బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మున్సిపాలిటీలో తల్వార్‌తో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్




**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 2 :**

పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో కర్రీ దుకాణంలో వ్యక్తిపై తల్వార్ తో దాడి చేసిన నిందితుడిని అమీన్ పూర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరంగూడ కు చెందిన పుట్ట గడ్డల రత్నయ్య గత నెల 25వ తేదీ రాత్రి 9:30 గంటలకు కర్రీ పాయింట్ కి వెళ్లి పది రూపాయలకు కర్రీ పార్సిల్ కట్టమన్నాడు, కానీ అక్కడ ఉన్న వ్యక్తి పది రూపాయలకు రాదు, 30 రూపాయలకే వస్తది అని చెప్పినట్టు పోలీసులు తెలిపారు. అక్కడ ఉన్న ఇద్దరితో నిందితుడు గొడవపడ్డాడు అని చెప్పారు. కొద్దిసేపటి తర్వాత నిందితుడు చేతిలో ఉన్న తల్వార్ తో కర్రీ షాపులో ఉన్న ఉదయభాను అనే వ్యక్తి తలపై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. అజయ్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నా మన్నారు. పరార్ లో ఉన్న నిందితుని పట్టుకొని రిమాండ్ చేసినట్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

## పెద్దదేవులపల్లి గ్రామంలో సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా మహా అన్న దాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**త్రిపురారం మండలం, నల్లగొండ జిల్లా, 02/03/26మీడియా టుడే**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం,శిఖర ప్రతిష్ట మరియు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు సమక్షంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా వచ్చి తీర్థప్రసాదాలు అందుకున్నారు. వీరితో పాటుఈ కార్యక్రమంలో కొప్పు సోమయ్య, ఇరిగి మహేష్,గుండెబోయిన కాశయ్య,గుండెబోయిన వెంకన్న, అంబటి వేణు,సింగం అంజయ్య,గౌని రమేష్,పబ్బతి చినబాబు,దైద రవి,చారగండ్ల సత్యం,బత్తుల రామకృష్ణ, సకినాల సైదులు,ఠాకూర్ బాబు,సుబ్బు సింగ్,అంజయ్య,సురెందర్ సింగ్,దుర్గా సింగ్,వనం వెంకన్న,పెద్దదేవులపల్లి గ్రామస్తులు,బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసినతెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ అభ్యాస వర్గం



**జగిత్యాల మీడియా టుడే- మే 2**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అభ్యాసవర్గం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ అభ్యాసవర్గంలో భాగంగా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను పెంపొందించే విధానాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అనుసరించాల్సిన ఆధునిక బోధనా పద్ధతులు, విద్యా ప్రమాణాల పెంపు వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశం చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, వాటి స్థాయిని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అలాగే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, వాటిని విద్యలో భాగం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ఈ అభ్యాసవర్గం ద్వారా ఉపాధ్యాయులు నూతన ఆలోచనలు, బోధనా విధానాలను తెలుసుకుని, భవిష్యత్తులో వాటిని అమలు చేయడానికి సన్నద్ధమయ్యారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి పెంటయ్య మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి,గుర్రాల ప్రేమ్ కుమార్, మహేష్, వెంకట రమణ,నవీన్,శివ ,శృతి,రేణుకా,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ది దారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్: హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే02( మీడియా టుడే)**

జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ది దారుడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజక వర్గ స్థాయి సమావేశామునకు అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మట్, ఎం.డెవిడ్, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అనిల్, ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుళ్ళ మంగ, ఆసిఫాబాద్ మునిసిపల్ చైర్మన్ మొంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ యం. డి అహ్మద్ , ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వార్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అర్హులైన లబ్ది దారులకు పథకాలు అందిస్తున్నదని కలెక్టర్ అన్నారు. ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి లో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 24209 మందికి చేయూత పెన్సన్ దారులకు 22 కోట్ల 50 లక్షల రూపాయలను అందించిందన్నారు. ఇటివల ప్రభుత్వం నియోజక వర్గంలో 36179 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని అన్నారు. రైతు భరోస పథకం ద్వారా లక్ష 22 వేల మంది రైతులకు 221 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. రైతు భీమ పథకం క్రిందా మరణించిన 6791 రైతులకు వారి కుటుంబాలకు 36 కోట్ల 35 లక్షల రూపాయలు రైతు భీమ డబ్బులు జమ చేయడం జరిగిందని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పతకం క్రిందా 6957 లబ్ది దారులకు 59 కోట్ల 38 లక్షల రూపాయలను లబ్దిదారులకు చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు 5029 ఇండ్లను మంజూరి చేయడం జరిగిందని అన్ని ఇండ్లూ పురోగతిలో వున్నాయని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 39223 కుటుంబాలకు ఇప్పటి వరకు 6 కోట్ల 27 లక్షల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ 29161 కుటుంబాలకు సబ్సిడీ రూపాయలు 24 కోట్ల 62 లక్షల రూపాయలు లబ్ది దారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఆద్వర్యం లో పాఠశాలఅభివృద్ధి మౌళిక వసతుల కల్పన పనులు కొరకు 503 పాఠశాలలో 163 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధికి కృషి చేస్తుందని వచ్చే విద్య సంవత్సరములో ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు అల్పాహారం , స్కూల్ కిట్టులను అందించడం జరుగుతుందని ఇంటర్ విద్యార్థులకు మద్యాహ్న భోజనం పథకం ప్రారంబించడానికి చర్యలు తీసుకుంటదన్నారు. 2వ విడతలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ది దారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి 6 నుండి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా పారిశుద్యం, ఫైళ్ళ క్లియరెన్స్, రహదారి బద్రత , సంక్షేమ వారం, డ్రగ్స్ నివారణ, వంటి కార్యక్రమాలను ప్రజా ప్రతి నిదుల సహాకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 4 నుండి 9 వరకు రైతు వారోత్సవ కార్యక్రమములో ప్రజా ప్రతి నిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గోనాలన్నారు. ఇళ్ళ గణన కార్యక్రమములో భాగంగా మే 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాద్యతలు తిసుకున్నప్పటి నుండి కలెక్టర్ గారు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారని. అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి నిధులు మంజూరి చేసి మారు మూల గ్రామాలకు త్రాగు నీరు అందించాలన్నారు. రహదారి సౌకర్యాలు కల్పించడానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమములో అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు,ఎం పి డి ఓ లు, పంచాయతి కార్యదర్శులు, స్వయం సహాయక మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# గోలి వారి వివాహ వేడుకకు హాజరైన శెట్టి దంపతులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

స్థానిక చల్లపల్లి గార్డెన్ నందు జరిగిన గోలి వెంకట రమేష్ - సబిత దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ వెంకట ప్రనూష- డాక్టర్ నాగ జశ్వంత్ వివాహ వేడుకకు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు - సత్యవతి దంపతులు.వీరితో పాటు గోలి వెంకటేశ్వరావు, తీగల విజయ్ కుమార్ మరియు గోలి అనూప్ తదితరులు.

# 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రచార ఆర్భాటంగా మిగిలిపోవద్దు

### అధికారులు బాధ్యతగా పని చేయండి - ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 2 :**

ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కేవలం ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోవద్దని, సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు, మేలు చేసేలా అధికారులు పని చేయాలనీ ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరులోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. నియోజకవర్గంలో పెరుగుతున్న కాలుష్య నివారణకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ 99 రోజుల ప్రణాళికలో కేటాయింపులు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ అభివృద్ధి పనులను అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు అధికారులు అవగాహన కలిపించాలన్నారు.' నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన ప్రత్యేక నిధులు (స్పెషల్ గ్రాండ్స్) ఇతర పథకాలకు ఎందుకు డైవర్ట్ చేస్తున్నారు? కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వి బి జి రామ్ జి స్కీం, జల్ జీవన్ మిషన్ నియోజకవర్గంలో ఆశించిన మేర అమలు కావడం లేదు.? ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్నాయి .. 1 లేదా 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని శిలాఫలకాలు వేశారు? ఆ పనులు పూర్తి కాక ఎస్టిమేట్ కూడా పెంచుతున్నారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అంతేకాకుండా కట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్లు కొద్ది రోజుల్లోనే నాణ్యత లేక చాలా చోట్ల కూలిపోతున్నాయి.. క్వాలిటీ కంట్రోల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో గ్రామసభ తీర్మానాలను పక్కనపెట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు? అధికారులు కూడా వాళ్ళు ఇచ్చే లిస్టు కే ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.? ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేసింది సంతోషం కానీ చాలా మంది రైతులకు కాలేదు.. అలాగే టెక్నికల్ సమస్యల కారణంగా చాలా మంది రైతులకు కాలేదు. రైతు బీమా కూడా చాలా ఆలస్యం అవుతుంది.. అధికారులు తొందరగా బాధిత రైతు వివరాలు నమోదు చేసి, వారికి వీలైతంత తొందరగా అందేలా చూడాలి. రాయితీ మీద రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నారా? సబ్సిడీ అంమౌంట్ చాలా లబ్ధిదారుల అకౌంట్ లో జమ కావడం లేదు. ఎందుకు? కొత్త రేషన్ కార్డులు ఎమ్మార్వో, డీఎస్ఓ లాగిన్ లో ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఇప్పటివరకు ఎన్ని రిజెక్ట్ చేశారు. ఎందుకు రిజెక్ట్ చేస్తున్నామని అధికారులు లబ్ధిదారులకు చెప్పారా? ఇందిరమ్మ ఇల్లు విషయానికి వస్తే చాలా మంది తెలిసో తెలియకో ప్రజాపాలన సర్వే లో అప్లై చేయలేదు.. వారికి ఇందిరమ్మ ఇల్లు రావడం లేదు.. నా దగ్గరికే దాదాపు 100-200 మంది నిరుపేదలు వచ్చారు ' అని అధికారులను అంజిరెడ్డి ప్రశ్నించారు. సమావేశంలో నియోజకవర్గస్థాయి నోడల్ అధికారి అశ్విన్ రెడ్డి, జీహెచ్ ఎంసీ డీసీ జ్యోతి రెడ్డి, ప్రదీప్ పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి సర్వీస్ రిమూవల్

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్





**జగిత్యాల మీడియా టుడే - మే 2**

జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం.హరీష్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు వెలువరించారు. ఆయనపై వచ్చిన అధికార దుర్వినియోగ ఆరోపణలు నిజమని తేలడంతో విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు. మహిళా ఉద్యోగులపై వేధింపులు, హాజరు రికార్డుల్లో మార్పులు చేయడం, డ్యూటీ విషయంలో ఇబ్బందులు పెట్టడం వంటి పలు ఆరోపణలపై డీసీపీవో హరీష్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గతంలోనే 2013 వర్క్‌ప్లేస్ హరాస్మెంట్ చట్టం కింద హరీష్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు మొదట మందలించి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అయితే ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడం మళ్ళీ ఫిర్యాదులు అందటంతో కంప్లైంట్స్ కమిటీ సమగ్ర విచారణ చేపట్టింది. ఆయన పై ఆరోపణలు నిజమేనని తేల్చిన కమిటీ జిల్లా అధికారులకు రిపోర్ట్ అందజేశారు. దీంతో కలెక్టర్ సత్యప్రసాద్.. డీసీపీవో హరీష్ బాధ్యతలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, సంబంధిత బాధ్యతలు, రికార్డులను జిల్లా వెల్ఫేర్ అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశంలో పాల్గొన్న బాణాల దంపతులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మొదటి దశ ఇళ్ల నిర్మాణం శరవేగంగా పూర్తవుతున్నాయి. అందులో భాగంగా 46వ డివిజన్లో నారి శ్రీశైలం,దీప దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ 46 వ డివిజన్ లో మొట్ట మొదటి ఇల్లు గృహప్రవేశం చేసిన సందర్భంగా 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు పాల్గొని ఆ ఇంటికి పెద్దన్నలా వ్యవహరించి కుటుంబ సభ్యులకు బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన ప్రతి ఆడబిడ్డ నా తోబుట్టు లాంటిదని, గృహప్రవేశం సందర్భంగా ఒక అన్నలా తోబుట్టు కుటుంబానికి బట్టలు పెట్టి ఆశీర్వదించడం నా ఆనవాయితీ అని అన్నారు. పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిదేనని అభివృద్ధి ప్రదాతను ప్రజలు ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు., యువ నాయకుడు తుమ్మ యుగంధర్ సహకారంతో డివిజన్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయని,, ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటామన్న ప్రతివారికి ఇల్లు నిర్మించే బాధ్యత యుగంధర్ సహకారంతో పార్టీ కార్యకర్తలుగా మేము నిర్వర్తిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీర బీరబ్బ, మంగ రవి, కెమిడి యాదగిరి, మలగ శ్రీకాంత్, అరూరి నరేష్, ఏలూరి సతీష్ చౌదరి, కొండె శివ తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్‌ను అభినందించిన కలెక్టర్

**నడిగూడెం, మే 02(మీడియా టుడే)**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె. శ్రావణి 546 మార్కులు పొంది మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ క్రమంలో కోదాడలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా శ్రావణి మేమంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ బాలికను అభినందించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు ప్రాధాన్యతను గుర్తించి సమాజంలో గుర్తింపు తెచ్చుకునేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో అందరి సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దయానందరాణి, నడిగూడెం ఎంఈఓ వనం సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

### అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి - కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడి.

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ( మే 2)**



జోగులాంబ గద్వాల జిల్లాలో రేపు జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.పరీక్ష నిర్వహణకు నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు అబ్జర్వర్లు,80 మంది ఇన్విజిలేటర్ల ను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఇద్దరు ఎస్ఐలు, కానిస్టేబుళ్ల ను విధుల్లో నియమించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు ఒక పోస్టుకార్డ్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు ఆధార్ కార్డు పాన్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ ఓటర్ ఐడీ పాస్‌పోర్ట్ వంటి ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు రిజిస్ట్రేషన్ తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు డిజిటల్ చేతి గడియారాలు బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# బాలికలకు స్నేహ వేసవి శిభిరాలు

## జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే02( మీడియా టుడే)**

జిల్లాలోని 15-18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు స్నేహ వేసవి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో మే 2 నుండి జూన్ 10 వరకు కౌమార బాలికలు 15-18 సంవత్సరాల లోపు వున్నా బాలికలకు స్నేహ వేసవి శిభిరాల నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయం మరియు క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పన నిర్మాణాత్మక శిక్షణ ప్రణాళిక అమలు పై ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్ తో కలిసి కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ 15-18 సంవ్వత్సరాల లోపు బాలికలకు మండల స్థాయిలో స్నేహ వేసవి శిభిరాలు ఈ నెల 2 నుండి జూన్ 10 వరకు నిర్వహించాలన్నారు. ఈ శిభిరంలో వేసవి కాలంలో విద్యా కొనసాగింపు, ఆరోగ్య సేవల సమన్వయం, బద్రత అవగాహన, జీవన నైపుణ్యాలు, మరియు బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల పై ద్రుష్టి సారించాలన్నారు. మే 2 నుండి జూన్ 10 వరకు రోజు వారి కార్యక్రమాలు ఒకరునొకరు తెలుసుకోవడం, బాల్య వివాహాల నిరోధం, ఆరోగ్య మేలా, అవగాహనా, వ్యక్తి గత అవసరాలు, సవాళ్లు, సురక్షిత గ్రామ ప్రణాళిక, సురక్షిత గ్రామం, సమాజంతో సంభాషణ, ఆర్దిక అవగాహన , శారీరక ధారుడ్యం, ఆటలు, విద్యా,కెరీర్, మార్గదర్శనం, సైబర్ భద్రత, స్వతంత్ర ప్రమాణానికై బాలికల శక్తి వంటి కార్యక్రమాలు చేపట్టి బాలికల మనో దైర్యం పెంచేలా శిక్షణ అందించాలన్నారు. సంబందిత అధికారులు సమన్వయశీతో పని చేసి వేసవి శిభిరాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతి అధికారి ఉమర్ హుస్సేన్, సెర్ఫ్ డి. పి. ఎం, లు రామకృష్ణ ,యాదగిరి, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధే లక్ష్యం

**- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై నియోజకవర్గ స్థాయి సమావేశం**

**- ప్రజలకు చేరువగా పరిపాలన - సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి వెలుగు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్‌నగర్. మే02(మీడియా టుడే):-**

ప్రజల అభివృద్ధే లక్ష్యమని వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి వెలుగు వస్తుందని పునరుద్ఘాటించారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఆద్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలోని బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ప్రజలకు దగ్గరగా పరిపాలన అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనతో ఈ 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రజల్లో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించగా, ఇప్పుడు నియోజకవర్గ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల ప్రజాపాలన లో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు, ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా అన్ని సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో మహిళలు రావడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, వారిని అభినందించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారి భద్రత, స్వావలంబన పెరిగిందని, చిన్నచిన్న వ్యాపారులు చేసుకొనే మహిళలు కూడా ఈ సౌకర్యంతో తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. గత 2 సంవత్సరాల 4 నెలల్లో సుమారు ?10,000 కోట్లు మహిళలకు ఆదా అయ్యిందని, , మొత్తం 5 సంవత్సరాల్లో ఇది ?25,000 కోట్లకు చేరుతుందని అంచనా గా చెప్పారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా రాష్ట్రంలోని 95% కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ప్రతి కుటుంబానికి నెలకు ?1000 నుండి ?1400 వరకు ఆదా అవుతోందని తెలిపారు. రైతులకు భారీ రుణమాఫీ అమలు చేశామని, మహబూబ్‌నగర్‌లో 11,000 మంది రైతులకు ?82 కోట్ల రుణమాఫీ కల్పించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ?20,000 కోట్లతో 25 లక్షల కుటుంబాలకు రుణ విముక్తి కల్పించినట్లు పేర్కొన్నారు. జూన్ 2 నుండి రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ?5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు, ఈ పథకం ద్వారా 1.15 కోట్ల కుటుంబాలు లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. " ఇందిరమ్మ ఇల్లు" పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ?5 లక్షలు అందించి, వారు స్వయంగా ఇళ్లు నిర్మించుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు, రేషన్ షాపుల్లో నాణ్యమైన సన్నబియ్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఇల్లు, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. శతశాతం కార్యక్రమం ద్వారా సుమారు 40 పాఠశాలలో వాలంటీర్లను నియమించి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తు న్నామని తెలిపారు. దీని ఫలితంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పదవ తరగతి ఫలితాల్లో 90% పాస్ రేటు సాధించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబ్‌నగర్‌లో మన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాకు చెందిన 10 మంది విద్యార్థులలోపలే ఐఐఐటీ కళాశాల లో చేరారు అని, ఈ సంవత్సరం కనీసం 60 మంది విద్యార్థులు ఐఐఐటీలో సీట్లు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వారిని ఆర్థికంగా బలంగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని రుద్రారం వార్డులో నిర్వహించిన

# కో-ఆప్షన్ ఎన్నికలో కొత్తగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు

**తెలిపిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 2 :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం జరిగిన కో-ఆప్షన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించిన ఈ ఎన్నికల ద్వారా ఎన్నికైన నూతన సభ్యులను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కొత్తగా ఎన్నికైన సభ్యులు కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఇస్నాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని గడీల శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించిన అధికారులను కూడా ఆయన అభినందించారు.ఇస్నాపూర్ నూతన కో ఆప్షన్ సభ్యులు 1) వీరారెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి (చిట్కుల్ మాజీ ఉపసర్పంచ్) ఓసీ జనరల్, 2) బంద సోనియా (ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యురాలు) జనరల్ మహిళా, 3)మహమ్మద్ నిజాముద్దీన్ బాబా (మైనారిటీ పురుషుడు) ఇస్నాపూర్, 4)ఆసియా బేగం (మైనారిటీ మహిళా)రుద్రారం లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మొట సుమలత ,1 వ వార్డు కౌన్సిలర్ కొమిరిశెట్టి మమత , 6 వ వార్డు కౌన్సిలర్ బేగరి వెంకటేష్ , 7 వ వార్డు కౌన్సిలర్ తలారి ఆంజనేయులు ,10 వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి ,11 వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ పురం ఈశ్వరమ్మ ,12 వ వార్డు కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి ,14 వ వార్డు కౌన్సిలర్ బసిరెడ్డి మంజుల ,19 వ వార్డు కౌన్సిలర్ గొంగోళ్ల సంధ్య , 21 వ వార్డు కౌన్సిలర్ బూరిగారి నరేందర్ రెడ్డి , 23 వ వార్డు కౌన్సిలర్ బేగరి పాండు , 24 వ వార్డు కౌన్సిలర్ పెలిమెల లత , 26 వ వార్డు కౌన్సిలర్ వడ్డే గడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**శాఖల వారీగా సమస్యల పరిష్కారం**

**-నియోజకవర్గస్థాయి సమావేశంలో -కలెక్టర్ చిత్ర మిశ్రా**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రమిశ్రా పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం పాపాయ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నియోజకవర్గస్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్త్రీ శిశు సంక్షేమం, స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి భారీగా దరఖాస్తులు పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన, పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు. రైతు బీమా, కళ్యాణి లక్ష్మి, రైతు భరోసా, మహాలక్ష్మి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్లు , అంగన్వాడి కేంద్రాల సేవలు, ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు.

# ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : 15వ డివిజన్ పుట్టకోట వందిళ్ల రాంబాబు కుమారుడు మహేష్ - జాన్సీల వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. ఖమ్మం గట్టయ్య సెంటర్ నందు జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి,సీతల కుమార్తె కీర్తన రెడ్డి - అజయ్ వర్ధన్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. శ్రీరాంనగర్ నందు తన వ్యక్తిగత గన్ మెన్ తాసిఫ్ గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నేతాజీ నగర్ నందు బిల్డర్ నంబూరి మురళి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పుట్టకోట నందు ఇటీవల మరణించిన భీరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రేవతి సెంటర్ లో ఆకుల భాస్కర్ రావు ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కమాన్ బజార్ నందు పెద్ది హైగ్రీవా ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మామిళ్ళగూడెం నందు దండి కోటయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సుందరయ్య నగర్ నందు బత్తుల క్రాంతి కుమార్ కుమారుడు హృదిత్య పది సంవత్సరాల బాలుడు మున్నేరులో ఈతకు వెళ్ళి మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తల్లి తండ్రులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు అని తెలుపగా వెంటనే సిపి కి ఫోన్ చేసి కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవలిసిందిగా కోరారు.సిపిఐ నాయకులు నూనె శశి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలిసి వారికి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ సొసైటీ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ,నాయకులు మచ్చా నరేందర్,ముక్కాల రాజేష్,బుర్రి వినయ్,పొన్నం వెంకటేశ్వర్లు,మన్నే వెంకట్ రమణ,వల్లభనేని రామారావు, గొల్లపుడి రాంప్రసాద్, గార్లపాటి సంతోష్,గాదె అనిల్, షకీనా,ఉస్మాన్, రవి,మాటేటి కిరణ్,సత్యవర్ధన్ రెడ్డి,ఈశ్వర్, వసంత్, రాంబాబు, కోటేశ్వరరావు,వెంకట్,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీంపేటలో పలు ప్రారంభోత్సవాలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖాసింపేట్ గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ , వాటర్ ప్లాంట్ తోపాటు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖాసీంపేట గ్రామ సర్పంచ్ కర్నె చంద్రయ్య, ఉప సర్పంచ్ అయిలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బి.తిరుపతి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, ప్రకాశ్, రాజు, పరిపూర్ణచారి, సతీష్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డ్ గ్రహీత కొత్తా సీతారాములుకు అభినందనలు

## అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నూతి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కార్మిక దినోత్సవం సందర్భంగా సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు కార్మిక సంక్షేమమునకు విశేష కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు హైదరాబాదులో రవీంద్ర భారతిలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త సీతారాములు కు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమం కొరకు విశేష కృషి చేసినందులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డ్ కొత్తా సీతారాములు కు ఇవ్వటం అభినందనీయమని, జిల్లాలో ఐ యన్ టి యు సి బలోపేతం కొరకు, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా కార్యదర్శి మూడుకుంతల గంగరాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సందీప్, పంది రాజు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.అదే ఇటీవల అనారోగ్యంతో చికిత్సపొందుతూ పరమపదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ కీర్తి శేషులు పెద్ది హయగ్రీవ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం 15వ డివిజన్ పుట్టకోట వందిళ్ల రాంబాబు కుమారుడు మహేష్ - జాన్సీల వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఖమ్మం గట్టయ్య సెంటర్ నందు జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి,సీతల కుమార్తె కీర్తన రెడ్డి - అజయ్ వర్ధన్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు.శ్రీరాంనగర్ నందు తన వ్యక్తిగత గన్ మెన్ తాసిఫ్ గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.నేతాజీ నగర్ నందు బిల్డర్ నంబూరి మురళి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పుట్టకోట నందు ఇటీవల మరణించిన భీరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రేవతి సెంటర్ నందు ఆకుల భాస్కర్ రావు ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కమాన్ బజార్ నందు పెద్ది హైగ్రీవా ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మామిళ్ళగూడెం నందు దండి కోటయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సుందరయ్య నగర్ నందు బత్తుల క్రాంతి కుమార్ కుమారుడు హృదిత్య పది సంవత్సరాల బాలుడు మున్నేరులో ఈతకు వెళ్ళి మరణించగా వారి త్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .తల్లి తండ్రులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు అని తెలుపగా వెంటనే సీపీ కి ఫోన్ చేసి కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవలిసిందిగా కోరారు.సిపిఐ నాయకులు నూనె శశి



అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలిసి వారికి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ సొసైటీ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ,నాయకులు మచ్చా నరేందర్,ముక్కాల రాజేష్,బుర్రి వినయ్,పొన్నం వెంకటేశ్వర్లు,మన్నే వెంకట్ రమణ,వల్లభనేని రామారావు,గొల్లపుడి రాంప్రసాద్, గార్లపాటి సంతోష్,గాదె అనిల్, షకీనా,ఉస్మాన్,రవి,మాటేటి కిరణ్,సత్యవర్ధన్ రెడ్డి,ఈశ్వర్, వసంత్,రాంబాబ కోటేశ్వరరావు, వెంకట్,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ క్రమశిక్షణకు, ఆరోగ్యానికి ప్రతీక

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**( వికారాబాద్ మీడియా టుడే మే 2:-)**

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణ లోని పరేడ్ మైదానంలో ఈరోజు నిర్వహించిన జనరల్ పరేడ్‌లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను అత్యంత నిశితంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిడికి లోనయ్యే పోలీస్ సిబ్బందికి పరేడ్ అనేది కేవలం కసరత్తు మాత్రమే కాదని, అది శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి వారం క్రమం తప్పకుండా పరేడ్‌లో పాల్గొనడం ద్వారా వృత్తిపరమైన క్రమశిక్షణ అలవడుతుందని, ఇది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుందని వివరించారు .అదేవిధంగా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, యోగా, వ్యాయామం, సమతుల ఆహారం వంటి అంశాలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉన్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు.పరేడ్ అనంతరం ఎస్పీ గారు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న వ్యక్తిగత, వృత్తిపరమైన ఇబ్బందులపై ఆరా తీశారు. సిబ్బంది సంక్షేమమే తమ ప్రాధాన్యత అని పేర్కొంటూ, పోలీస్ అధికారులందరూ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేష్ , ఆర్ఐలు నాగరాజు, శ్రీశైలం లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అంజుమ్ అబిధా ఆదేశాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తనిఖీలు

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 2)**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనీ వివిధ మందుల దుకాణాలలో ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీమతి అంజుమ్ అబిధా ఆదే శానుసారం దినేష్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.వినయ్ మొహమ్మద్ రఫీ ఎ.రష్మి విశ్వంత్ రెడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లాలో యరవల్లి మండలాల్లో యశీఅత్ తనిఖీలు చేపటగా తొమ్మిది మందుల షాపుల్లో ఉల్లంఘనలు గుర్తించినట్లు తెలిపారు సేల్‌బిల్స్ ప్రిస్క్రిప్షన్ లేకుండా హైగర్ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ సేల్స్ విక్రయించారు గడువు ముగిసిన మందులు గుర్తించడం జరిగిందన్నారు ఆకస్మిక తనిఖీలు నిర్వహింగ నిబంధనలు ఉల్లంఘించిన వారికి షో కాజ్ నోటీసు జారి చేయడం జరిగిందన్నారు తదుపరి విచారణ అనంతరం తగ్గు చర్యలు తీసుకుంటాం అని జోగులాంబ గద్వాల్ జిల్లా ఇంచార్జి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వినయ్ తెలియజేసారు.ఈ తనిఖీలలో భాగంగా మొత్తం 9 మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించగా సంబంధిత రికార్డులు స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు విక్రయ వివరాలను పరిశీలించారు లైసెన్స్ నిబంధనలు పాటిస్తున్న విధానాన్ని కూడా అధికారులు పరిశీలించారు.

# 41 ఏళ్ల నిష్కళంక సేవలకు ఘన వీడ్కోలు:

## ఎస్ఐ ఆర్. గోపాల్‌కు సత్కారం

**(వికారాబాద్ మీడియా టుడే మే 2)**

పోలీస్ శాఖలో సుదీర్ఘంగా విశేష సేవలు అందించిన డీఎస్బీ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. గోపాల్ నేడు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గోపాల్ గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. 41 సంవత్సరాల నిష్కళంక సేవలు అందించడం గొప్ప విషయమని, ఆయన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసులకు ఆదర్శమని ప్రశంసించారు.అలాగే గోపాల్ ఆరోగ్యంగా, ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఓ ఖాజా మోహినోద్దీన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని గోపాల్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.




# పేదల దరికే ప్రభుత్వ పథకాలు

## విస్తృత ప్రచారంతోనే పేదలకు లబ్ధి

## పాలన-ప్రగతి ప్రణాళిక కొత్తపల్లి సభలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

సంక్షేమ పథకాల ద్వారా పేదలకు లబ్ధి చేకూరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్ లో జరిగిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఆ పథకాలన్నీ పేదల దరికి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విస్తృత ప్రచారాల ద్వారానే ప్రజలకు తెలియజేసి ఆ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అలాంటప్పుడే ఎక్కుమ మంది నిరుపేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందగలుగుతారన్నారు. దేశాన్ని పట్టి పీడించిన పోలియో వ్యాధి సమస్యపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించడం వల్లనే ఆ వ్యాధిని సమర్థవంతంగా నివారించగలిగామని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు చేపట్టబోయే పథకాలు, పనుల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజులపాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో సభలు నిర్వహిస్తున్నామన్నారు.గత బీఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కనీసం రేషన్ కార్డుల్లోనైనా అదనపు పేర్లు చేర్పించలేకపోయారని ఎమ్మెల్యే విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇస్తామంటూ ఆశలు కల్పించి గత పాలకులు నిరాశపర్చారని, దళిత బంధు, రైతు బంధు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు దండుకున్నారని ఆయన ఆరోపించారు. రైతులను రుణ విముక్తులను చేయాలనే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేసిందని చెప్పారు. గృహ జ్యోతి కింద ప్రభుత్వం 200 యూనిట్ల వరకు వాడకం దారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 80శాతం కుటుంబాలు ఈ ఉచిత విద్యుత్ ప్రయోజనాన్ని పొందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన మానకొండూర్ లో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆస్పత్రి త్వరలో అందుబాటులోకి రానున్నదని, దీని వల్ల వైద్య సేవలకు ప్రజలకు మరింత చేరువవుతాయని ఆయన పేర్కొన్నారు. నియోజవర్గంలోని ఆయా మండల్లోని ప్రభుత్వ పాఠశాలలు,మోడల్ స్కూళ్లను సందర్శిస్తూ సమస్యల గురించి తెలుసుకుంటూ మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో 200 కోట్లతో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. వ్యవసాయ కళాశాలను కూడా నియోజవకవర్గానికి మంజూరు చేయించుకోగలిగామన్నారు. పేదలకు సేవలు చేసినప్పుడే నిజమైన సంతృప్తిని పొందగలుగుతామని, ఆ క్రమంలోనే ప్రజలకు సేవలు అందిస్తానని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరిట నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా తోపాటు ఇతర పథకాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్న ప్రజా ప్రభుత్వం త్వరలో మరికొన్ని పథకాలు అమలు చేయడానికి సన్నద్ధమవుతున్నదని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియెట్ స్థాయి వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నదని ఆయన చెప్పారు. రైతులు వరి సాగుపైననే కాకుండా ప్రత్యామ్నయ పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఒకే రకమైన పంట పండించడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. అందుకే పంటల మార్పిడి చేపట్టాలన్నారు. నూనె గింజల సాగు చేసే రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఆ దిశగా రైతులు ఆలోచించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, ఉప కార్యనిర్వహణాధికారి పవన్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తహసీల్దార్లు కర్ర శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, సురేఖ, కనకయ్య,శ్రీకాంత్, సురేష్, ఎంపీడీవోలు మల్హోత్ర, వి.వి.వరలక్ష్మి, కృష్ణప్రసాద్,కె.ప్రవీణ్, క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ట్రాన్స్ కో ఏఈ ఖాసీం, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్యగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితోపాటు వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతిమ్మాపూర్ మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. కొత్తపల్లి సాయిరాం గార్డెన్ లో శనివారం జరిగిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గస్థాయి సభలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు పొందిన వారిలో 35 మంది కళ్యాణ లక్ష్మి, ఇద్దరు షాదీ ముబారక్ లబ్ధిదారులు ఉన్నారు.

# నేలకొండపల్లిబౌద్ధస్తూపంవద్ద ఘనంగా2570వబుద్ధపూర్ణిమవేడుకలు

**శాంతిర్యాలీనిప్రారంభించిన ప్రొఫెసర్గాలివినోద్కుమార్**

**బుద్ధుని బోధనలే ప్రపంచానికి మార్గదర్శకం**

**నేలకొండపల్లిమే2మీడియాటుడే**



నేలకొండపల్లి (ఖమ్మం జిల్లా)భారతీయ బౌద్ధ మహాసభఖమ్మం జిల్లాకమిట ీఆధ్వర్యంలో నేలకొండపల్లికేంద్రంగా 2570వబుద్ధపూర్ణిమ వేడుకలు శనివారం అత్యంతవైభవంగా జరిగాయి. ఈసందర్భంగాేల కొండపల్లిసెంటర్నుండి చారిత్రాత్మకబౌద్ధస్తూపంవరకు భారీబుద్ధశ ోభయాత్ర' (శాంతిర్యాలీ)నిర్వహించారు.వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ గాలి వినోద్కుమార్. హాజరయ్యారు ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ,నేటి అశాంతి తో నిండిన ప్రపంచంలో గౌతమ బుద్ధుని కరుణ, మైత్రి అహింసా మార్గాలే మానవాళికి దిక్సూచి అని కొనియాడారు బౌద్ధధర్మంకేవలంఒకమతంకాదని దిఒక వనమార్గమనిఆయన పేర్కొన్నారు .బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు అసిఫ్ అలీ లామాఅధ్యక్షతన జరిగినఈకార్యక్ర మంలోతొలు ుబుద్ధవందనం, త్రిశరణాలు. ుంచశీలపఠనంచేశారు అనంతరం బుద్ధుని విగ్రహానికి స్తూపానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతిదూతసందేశాన్ని చాటిచెప్పేల సామూహిక ధ్యానం మరియు ధమ్మప్రసంగాలు ర్వహించారు .కార్యక్రమంలోపాల్గొన్నప్రముఖులుఈ కార్యక్రమంలోబి ఎస్ ఐ రాష్ట్ర బాధ్యులు ఉపాసక హెచ్. బసవయ్య,జి ల్లాప్రధానకార్యదర్శి పత్తిపాటివెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు పగిడికత్తుల ఈదయ్య, కట్టేకోల వెంకటేశ్వరరావు,ఎన్7 స్టూడియో చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,ఎం జె ఎఫ్ సొసైటీ అధ్యక్షుడు పెళ్లూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు. బహుజన కులాల ఐక్య వేదిక నేత కత్తి నెహ్రూ,ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ చైర్మన్ రాంబాబు, బుద్ధిస్ట్ జాఫర్, మహిళా కార్యదర్శి ధామర్ల సుధారాణి, బి ఎస్ ఐ రాణి,మాధాసూవెంకన్న,సాంస్కృతిక కార్యదర్శులు పమ్మి రవి, పాగి వెంకన్న, పెద్దపాక విజయ్, గోవింద్,బి ఎస్ పిజిల్లాఅధ్యక్షుడు చెరుకుపల్లినాగేశ్వరావు మిర్యాల నాగరాజు, బాలరాజు,స్థానిక నాయకులు కాసానినాగేశ్వరావు, కలకోటి సంపత్ కుమార్,పెద్దపాక వెంకటేశ్వర్లు.అపర మేధావి జ్ఞానీ దివ్య మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

హుస్నాబాద్ లో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలనుద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల ఐదు నెలల పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరియు రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. 250 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతులకు అందించామని, మరణించిన 679 మంది రైతు కుటుంబాలకు 49 కోట్ల 96 లక్షల రూపాయల రైతు బీమా అందించామని, 150 కోట్ల రూపాయలతో 3,515 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా కొన్ని ఇలా నిర్మాణాలు పూర్తిగా మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటివరకు 74 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు వివిధ దశలలో చెల్లించడం జరిగిందని తెలిపారు. 57,963 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 45 వేల మందికి పింఛను అందిస్తున్నామని పది సంవత్సరాలు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా 13000 మందికి రేషన్ కార్డులను మంజూరు చేసి వాటిలో నమోదైన 38 వేలమందికి మరియు పాత కార్డులలో 23 వేల మందిని అదనంగా చేర్చి మొత్తం 61 వేల మందికి ప్రతినెల 6 కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిని కల్పించడమే కాకుండా పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డబుల్ వెల్ఫేర్ ఎస్సీ సభ్యులను ద్వారా రోడ్లను అభివృద్ధి చేశామని, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కోహెడ మండలం తంగేళ్లపల్లిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందని కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మెన్ కు, ఉమెన్ కు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ చెరువు, అర్బన్ పార్క్, పట్టణ సుందరికరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, విద్యాభివృద్ధిలో భాగంగా ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 540 హోటల్లలో మరియు 250 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశామని వాటిని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నర్సింగపూర్ గ్రామంలో నూతనంగా20 లక్షల నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుక రవీందర్, ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు కనుకం మొండయ్య, పడాల శ్రీనివాస్, ఒడ్నాల భాగ్యలక్ష్మి, లావణ్య, పెరుక స్వప్న, ఎం.సత్తమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్,ఎస్ కొండల్ రావు,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, బి.కొండయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పోలంపల్లిలో...**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. కుర్మవాడలో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద వేయించిన బోరుకు స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలంపల్లి సర్పంచ్ గుంటే లావణ్య–మల్లేశం, ఉప సర్పంచ్ మెరుగు మోహన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ , గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ అనభేరి రాధాకిషన్ రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్,ఎస్ కొండల్ రావు,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, బి.కొండయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం రక్షణకు “ఎంఎన్ఆర్ఈజీఏ బచావో” కార్యక్రమం

**వరంగల్ జిల్లా బ్యూరో మే 02,మీడియా టుడే.**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) నుండి గాంధీజీ పేరు తొలగించడం, అలాగే ఉపాధి హామీ కూలీలకు అందుతున్న కొన్ని మౌలిక సదుపాయాలను తగ్గించే దిశగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా “ఎంఎన్ఆర్ఈజీఏ బచావో” కార్యక్రమం చేపట్టబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా, కేకేసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఉదిత్ రాజు గారి మార్గదర్శకత్వంలో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కౌశల్ సమీర్ గారి ఆదేశాల మేరకు, కేకేసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్న జానీ, అబ్దుల్ జిలాని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభల ద్వారా ఉపాధి హామీ కూలీల సమస్యలను వినిపిస్తూ, వారి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.మారుమూల గ్రామాల్లో కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వాటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పని అవకాశాల కొరత, మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ విషయంపై స్పందించిన గౌరవ మంత్రి శ్రీమతి సీతక్క గారు, ఉపాధి హామీ కూలీలకు



అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ పని అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కేకేసీ రాష్ట్ర కమిటీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్న జానీ, అబ్దుల్ జిలాని గారు గౌరవ మంత్రి సీతక్క గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి ఉప సర్పంచ్ సీసీ కెమెరాలు వితరణ

**రూరల్ సీఐ . ఎస్సై . ప్రారంబోత్సవం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02:**

ఇల్లంతకుంట మండలంలోని రహీమ్ ఖాన్ పేట గ్రామానికి చెందిన ఎర్ర నర్సుపల్లె పెద్దమ్మ గుడి ఆలయానికి ఉప సర్పంచ్ గడ్డమీద పద్మ సుమారు 25వేల రూపాయల సీసీ కెమెరాల సామాగ్రిని ముదిరాజ్ సంఘం సభ్యులకు వితరణ చేసారు ఈ సందర్భంగా ముదిరాజు సంఘ సభ్యులు ఉప సర్పంచ్ పద్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, తధానానంతరం ఉప సర్పంచ్ పద్మ ఆహ్వానం మేరకు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్, రూలర్ సీఐ నాగేశ్వరరావులు వచ్చి పెద్దమ్మతల్లి ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించారు, ఈ సందర్భంగా రూలర్ సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని, తల్లితండ్రులు కూడా పిల్లల్ని పరీక్షించాలని తెలిపాడు, ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమని తెలిపాడు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కమటం లావణ్య రాములు, ఉప సర్పంచ్ గడ్డమీది పద్మ, బత్తిని మల్లయ్య, కూస రవి, కంకటి ప్రభాకర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

**-హౌసింగ్ పీడీ శ్రీనివాస్ -సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం**

**-అసత్య ప్రచారాలను నమ్మవద్దు -పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది.గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (ఈఈ ఈ ) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు.పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు.ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు. విచారణ సందర్భంగా పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు. తమ కుమార్తె ఇంజినీరింగ్ (ఈఈ ఈ ) పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.




## ముఖ్య మంత్రి పర్యటన పై ఏర్పాటుకు సిద్దంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే02 ,( మీడియం టుడే )**

జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడి హెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారుల పర్యటన త్వరలో ఉన్నందున పూర్తి స్థాయి ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారు తో నిర్వహించిన సన్నాహాక సమావేశం లో ఎస్ పి నితికా పంత్ , అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ ,యం.డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు, తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ముఖ్య మంత్రి పర్యటన కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రణహిత నది పై బరాజ్ నిర్మాణ ప్రాంతానికి పర్యటించే అవకాశం ఉన్నందున అవసరమైన



ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ అన్నారు. హెలిపాడ్, బాంకేడ్లు, వేదిక, వి ఐ పి, వి వి ఐ పి,గ్యాలరి, అధికారుల పాసులు, మీడియా పాసులు, పారిశుధ్య పనులు త్రాగు నీరు, వి ఐ పి , వి వి ఐ పి లకు త్రాగు నీరు, అల్పాహారం, బోజనాలు, ప్రజలకు త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బంది క్యాంపులతో సిద్దంగా వుండాలని విద్యుత్తు సరఫరా ప్రత్యామ్నాయంగా జనరేటర్ అందుబాటులో వుండేలా చర్యలు పర్యటన ఎలాంటి లోపాలు జరుగకుండా ఏర్పాట్లను సిద్దం చేయాలన్నారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**మీడియా టుడే/మల్కాజిగిరి జిల్లా:**



నాగారం మే 02 ప్రసిద్ధ దైవ క్షేత్రమైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మాణం చేపడుతున్న రెడ్డి భవనం కొరకై ఉమ్మడి కీసర మండల మాజీ జెడ్పీటిసి ముప్పురామిరెడ్డి లక్ష రూపాయల విరాళం అందించారు. శనివారం తన నివాసంలో కలిసిన కీసరగుట్ట రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, కీసరగుట్ట రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు రామిడి ప్రభాకర్ రెడ్డి, భూదాత గుర్రం మల్లారెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, నల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సభల ద్వారా భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 02:**



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద వేములవాడలో నియోజకవర్గ స్థాయి సభ శనివారం నిర్వహించగా,ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందు గా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియో పాటను ప్రదర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.నేతన్నలకు భరోసా కింద రూ. 4,06,500, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. మహిళా సంఘాల ఫుడ్ స్టాల్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామంలో గ్రామ సభలు, మండల స్థాయిలో సభలు పూర్తి చేసుకొని నియోజకవర్గ స్థాయిలో సభలు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.ఆయా సభల్లో గ్రామంలోని సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యం లో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆద్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.విద్యార్థులు తమకు ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాబ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. డ్రాప్ ఔట్ కావద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకుల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేళ నిబంధనలు అతిక్రమిస్తే చెట్టపరమైన చర్యలు తప్పవు: ఎస్ ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల,మే02(మీడియా టుడే)**




బక్రీద్ వేళ నిబంధనలు అతిక్రమిస్తే చెట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ రమేష్ కుమార్ అన్నారు.మే 27న జరగనున్న బక్రీద్ పండగ సందర్భంగా ఎస్ ఐ ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు.బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో జరుపుకోవాలని సూచించారు.

**ముఖ్యమైన సూచనలు:**

?అక్రమ రవాణాపై నిషేధం: గోవులు మరియు ఇతర జంతువులను వధ కోసం తరలించడం చట్టరీత్యా నేరం. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.?పత్రాలు తప్పనిసరి: జంతువుల రవాణా చేసే వారు తప్పనిసరిగా వెటర్నరీ డాక్టర్ సర్టిఫికేట్, గ్రామపంచాయతీ అనుమతి పత్రాలు కలిగి ఉండాలి. ఇవి లేని పక్షంలో దానిని అక్రమ రవాణాగా పరిగణిస్తాం.?రైతులకు హెచ్చరిక: పశువుల క్రయవిక్రయాల సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. సరైన ఆధారాలు లేకుండా లావాదేవీలు జరపకూడదు.?చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు: జంతువుల అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వివిధ సంఘాల నాయకులు వెంటనే పోలీసులకు తెలపాలి. ఎవరూ సొంతంగా చర్యలు తీసుకోకూడదు.? శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సహకరించి పండుగను సజావుగా నిర్వహించుకోవాలని కోరారు.

## ఆర్టీసీ ఉన్నతాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :**

మంత్రి పొన్నం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో పాల్గొన్న ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడిలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడి,డీఎంలు.శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ఆర్టీసీ అధికారులు కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణీకులకు సంధించి సానుకూలంగా ఉండాలిప్రతి డివిజన్ స్థాయి అధికారులను కోరుతున్న సిబ్బందితో వేధింపులు లేకుండా ప్రేమతో సానుకూల దృకృధంతో పనులు చేయించాలి.ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీ గా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలిడిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలి.మే 17 లోపల మీ మీ డిపోలో, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలిటాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలి.2023 డిసెంబర్ 9 నుండి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం తీసుకు వచ్చాంఖమ్మం,మెదక్,రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్ లు సమీక్షించుకోవాలి.టిక్కెట్ కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోండి, సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదుసంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయం.ప్రతి రెండవ మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి డిపో మేనేజర్లు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలి.ఆర్టీసీ డిపో మేనేజర్లు గ్రామ సర్పంచ్ నుండి మొదలు,ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు మెయింటేన్ చేయాలి.ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాక పోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాంసిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలిమంత్రి నుండి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం.పెండింగ్ షాప్ లు ఏవైనా ఉంటే జూన్ వరకు క్లియర్ కావాల్సిందే ఎక్కడెక్కడ పెండింగ్ లో ఉందో చూడండిఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలలాలను సమస్యను పరిష్కరించండి.ఆర్టీసీ సమ్మెలో డిమాండ్ చేసిన కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తున్నాం, ఇంకా భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దాం.

## జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే02 (మీడియా టుడే )**



ఈ నెల 3వ తేదీన జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 316 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సెంటర్ లోకి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమతో అడ్మిట్ కార్డు, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడి కార్డ్ (ఆధార్, పాన్, స్టుడెంట్ ఐడీ కార్డ్ మొదలైనవి) వెంట తెచ్చుకోవాలని, ప్రతి అభ్యర్థి అడ్మిట్ కార్డు పై ఒక పోస్ట్ కార్డ్ సైజు పోటో అతికించుకొని రావాలని, అదనంగా ఒక పాస్ ఫోటో తెచ్చుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి చేతి రుమాలు, ఏదైనా మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు, చెవిపోగులు మొదలైన ఆభరణాలు, ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరం, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ తీసుకురావద్దని, ఏ అభ్యర్థి వద్దనైనా అటువంటి వస్తువులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్, పైన పేర్కొన్న ఇతర సహాయక సామగ్రి ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లయితే అది తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడానికి, భవిష్యత్ పరీక్షలకు హాజరు కాకుండా నిషేధించబడుతుందని తెలిపారు. పారదర్శకమైన వాటర్ బాటిల్ కు అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని, పరీక్ష ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం విడియో రికార్డ్ చేయడం జరుగుతుందని, పరిక్షా కేంద్రంలో 22 సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండ్స్ ఉంటారని, వీరితో పాటు పరీక్షా విధులలో కేటాయించిన సిబ్బంది మాత్రమే ఉంటారని, ఇతరులకు ఎలాంటి ప్రవేశం లేదని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు ఏ అభ్యర్థిని బయటికి పంపడం జరగదని, ప్రతి గదిలో 24 మంది విద్యార్థులు ఉంటారని తెలిపారు. పత్రికా, మీడియా విలేకరులు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు.

## వరంగల్ రైతు సభను విజయవంతం చేద్దాం

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ

**జనగామ జిల్లా మీడియా టుడే మే02:**



కొడకండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ అధ్యక్షతన రైతుల సమస్యల పరిష్కారం, రైతుల హక్కుల సాధన లక్ష్యంగా ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న వరంగల్ రైతు సభను ఘనంగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, రైతులకు పిలుపునిచ్చారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పంట కొనుగోలు లోపాలుబస్తాల కొరత,రవాణా ఇబ్బందులువంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడేది బీఆర్ఎస్ పార్టీనే అని, ప్రతి కార్యకర్త ఈ సభ విజయానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం మార్కెట్ యార్డ్‌ను సందర్శించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు కాంటాలు (టోకెన్లు) సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించారు.అధికారులకు ఫోన్ చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే రైతులకు కాంటాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ నెల 6వ తేదీ తర్వాత ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇక రైతుల నుంచి “హమాలీ ఖర్చు” పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, హమాలీలకు తగిన పారితోషికం ఇవ్వకపోవడం వల్ల కాంటాలు వేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని, దాంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు.రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ వెంటనే పరిశీలించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం లారీలను తక్షణమే అందుబాటులో ఉంచడం కాంటాల జారీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించడంవంటి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ పత్రికా సమావేశంలో రాష్ట్ర,మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు విజయవంతం

**జనగామ జిల్లా మీడియా టుడే మే02:**

శనివారం రోజు కొడకండ్ల మండలం పరిధిలోని రేగుల గ్రామపంచాయతీ మరియు రంగాపురం గ్రామపంచాయతీల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ , మండల ఇన్‌చార్జి మరియు ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి చేరవేయడం ప్రతి కాంగ్రెస్ నాయకుడి బాధ్యత అని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టి పిసిసి అధ్యక్షురాలు, ఝాన్సీ రాజేందర్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం



సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షులు, యువజన అధ్యక్షులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెరుపుల కొమురయ్య , మండల ఇన్‌చార్జి రామచంద్రయ్య , పాలకుర్తి యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్ , మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య , కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్ , విన్నం శ్రీనివాస్ , ధర్మారపు బిక్షపతి , దేశగాని నాగరాజు , మధుసూదన్ , వనం మోహన్ , సునీల్ రెడ్డి వల్లబోజు రమేష్ నరేందర్ పవర్ , పనస శ్రీనివాస్ కప్పల రంగయ్య ఉండబోయిన ఉప్పలయ్య , బెల్లంకొండ సంతోష్ , గాజుల సుజాత , దూదిమెట్ల యాకేష్ యాదవ్ , శివకుమార్ , సోమిరెడ్డి , మహేందర్ రెడ్డి , అనిల్ రెడ్డి , యుగేందర్ రెడ్డి , సోషల్ మీడియా శివ గౌడ్ స్థానిక వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ వద్దు, గుట్ట ముద్దు రైతుల జీవనోపాధిని దెబ్బతీసే తవ్వకాలను ఆపాలి

### పల్లా సుందర్ రాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ

**జనగామ జిల్లా మీడియా టుడే మే02:**

దేవరుప్పుల మండల పరిధిలోని లకవత్ తండా వద్ద వానకొండయ్యా గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలను వెంటనే ఆపాలని నిరసన తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, గ్రామస్థులుకాంగ్రెస్ హయాంలో వానకొండయ్యా గుట్టలో అక్రమ తవ్వకాలు చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డివానకొండయ్యా గుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవుడికి అతి సమీపంలో



తవ్వకాలుఅక్రమ తవ్వకాల వల్ల సాగు భూములు పాడవుతున్నాయని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు అక్రమ తవ్వకాలను ఆపకపోతే గ్రామస్తులు రైతులతో కలిసి రహదారిపై ధర్నా, రాస్తారోకోలతో పాటు నిరసనలు ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి అన్నారు

## ఉపాధి కూలీలకు చల్లని మజ్జిగ పంపిణీ

### సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి



**మీడియా టుడే గరిడేపల్లి మే3:** గరిడేపల్లి మండల పరిధిలోనికొండాయిగూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి, ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో సర్పంచ్ స్పందించి మజ్జిగ పంపిణీ చేయించడం జరిగింది ఇంటి కార్యక్రమంలో కొండాయిగూడెం సర్పంచ్ మరియు ఉప సర్పంచ వార్డ్ మెంబర్లు మెట్లు పాల్గొన్నారు,

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు దిగ్విజయంగా జరుగుతున్నాయి

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి. 02 మే, 2026**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, అదనపు ఎస్పీ విక్రాంత్కుమార్ సింగ్ , మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు,, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య,మున్సిపల్ వైస్ చైర్మన్లు మెదక్ దొంతి నరేష్ గౌడ్, , రామాయంపేట నబితా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించి శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసి అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అంతకుముందు వ్యవసాయ, ఉద్యానవన, ఇందిరమ్మ ఇండ్లు, వైద్య, మెప్మా, విద్యుత్ ఇందిరా మహిళా శక్తి, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్, న్యూ రేషన్ కార్డ్స్, పోలీస్ ప్రమాదాల నివారణపై, వివిధ శాఖల జిల్లా అధికారులు సమగ్ర కార్యచరణ ను వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్లు ఎంపీడీవోలు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియ కొనసాగుతోంది-హైదరాబాద్ జిల్లా కలెక్టర్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,మే02:**

తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ నిబంధనల ప్రకారం అర్హులైన మీడియా ప్రతినిధులందరికీ అక్రిడి టేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా కొత్తగా ఏర్పాటైన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు స్వాగతం పలికారు. హైదరాబాద్ జిల్లాలో అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నందున,నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సకాలంలో ప్రక్రియను పూర్తి చేసేందుకు దశలవారీగా, రిశీలన ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నారు. క్రమబద్ధమైన,సత్వర అక్రిడిటేషన్ ప్రక్రియపై యంత్రాంగం దృష్టి సారించింది

## అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

**మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**రెండు నెలలుగా జీతాలివ్వని ప్రభుత్వం - ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 18000 ల వేతనం ఇంకెప్పుడు?**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో ఉందని, రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఒక ప్రకటనలో విమర్శించారు. మార్చి,ఏప్రిల్ నెలలకు సంబంధించిన జీతాలు ఇవ్వలేదని జీతాలు లేక అంగన్ వాడి టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్ వాడి టీచర్లకు 18000 జీతం ఇస్తామని హామీ ఇచ్చిందని కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన 13650 జీతాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. అసలు అంగన్ వాడి టీచర్లకు ఇవ్వాల్సిన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్ వాడి టీచర్ల ఖాతాల్లో జీతాలు వెంటనే జమ చేయాలని అన్నారు.

## పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు

**సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి**

**-నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి మే 2**

మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులు, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా సమగ్ర భద్రత కల్పించాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని, తెలియని కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్పీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ సృజన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం

**నవీన చారి - బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కవిత**

**ఉచిత విద్య ఉచిత వైద్యం మా లక్ష్యం**



**హైదరాబాద్ మే 02 మీడియా టుడే:** తెలంగాణ రక్షణ సమితి పార్టీ ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా టిఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకోవడం చాలా సంతోషకరమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా శ్రీనివాస్, హరి బోలి డివిజన్ నాయకులు రాకేష్ గ్యక్వాడ్ (సోనూ ) అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే మా లక్ష్యమని, ఎందరు ఎన్ని మాటలు మాట్లాడినా ప్రజల ఆశీర్వాదంతో అన్నిట విజయాలు సాధిస్తామని ఈ సందర్భంగా నవీన చారి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రాంతీయ పార్టీగా ఏర్పడిన తెలంగాణ రక్షణ సేన లో పూర్తి బాధ్యతలను స్వీకరించి పూర్తి సమయానికి కేటాయించి కచ్చితంగా ఆదేశానుసారంతో వచ్చే ఎన్నికల్లో మా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ని ముఖ్యమంత్రి స్థానంలో చూడాలని ఆకాంక్షిస్తూ ఇంతటి అవకాశాన్ని కల్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

## గ్యాస్ దొంగలను పట్టించిన తండ్రీకొడుకులకు సీపీ సజ్జనర్ సత్కారం

**ప్రశంసా పత్రంతో పాటు నగదు రివార్డు అందజేత**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,మే02:**

గ్యాస్ సిలిండర్ల సరఫరాలో సామాన్యుల కళ్లముందే జరుగుతున్న దోపిడీని అప్రమత్తతతో ఎండగట్టిన తండ్రీకొడుకులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు అభినందించారు. ధైర్యంగా గ్యాస్ మాఫియా గుట్టురట్టు చేయడాన్ని కొనియాడుతూ, శనివారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేసి, పౌర చైతన్యానికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ప్రతి పౌరుడు ఇలాగే చైతన్యంతో స్పందిం చినప్పుడే నేరరహిత సమాజం నిర్మించగలమని పేర్కొన్నారు చూడిబజార్‌కు చెందిన వ్యాపారి అశోక్ తివారీ గత నెల 21న గ్యాస్ సిలిండర్ ను బుక్ చేశారు. డెలివరీ సమయంలో బరువు తక్కువగా ఉండటాన్ని ఆయన కుమారుడు 16 ఏళ్ల నమాన్ తివారి గమనించారు. గత డెలివరీ సమయంలోనూ ఇలాగే సిలిండర్ రెండు కిలోలు తక్కువగా ఉందని తన తండ్రి దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల ప్రకారం 30.4 కిలోలు ఉండాల్సిన సిలిండర్, కేవలం 28 కిలోల బరువు మాత్రమే ఉందని చెప్పారు. గత కొంతకాలంగా గ్యాస్ త్వరగా అయిపోతుండటంతో అనుమానం వచ్చి బరువు తనిఖీ చేయగా, సుమారు రెండు కిలోల గ్యాస్ తక్కువగా ఉన్నట్లు తేలింది. తనకు గ్యాస్ సిలిండర్ ను సరఫరా చేసే సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీ ప్రతినిధులను ప్రశ్నించగా వారు దురుసుగా సమాధానం ఇచ్చారు. అయితే పట్టువదలని తండ్రీకొడుకులు దీనిపై ఆరా తీయగా, సదరు ఏజెన్సీ ఉద్యోగులు గ్యాస్ సిలిండర్లను జుమేరాత్ బజార్ లోని ఒక ఇంట్లో అక్రమంగా చిన్న సిలిండర్లలోకి, వాణిజ్య అవసరాల కోసం రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ గోషామహల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేవలం గ్యాస్ తక్కువగా ఇవ్వడమే కాకుండా, జనసమ్మర్దం ఉన్న ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర రీతిలో రీఫిల్లింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీతో పాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సాయి కుమార్, వినీత్ కుమార్, పూస గణేష్, ప్రవీణ్ కుమార్, అమిత్ కుమార్ లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 2 కమర్షియల్, 7 డొమెస్టిక్, 12 చిన్న సిలిండర్లతో పాటు రీఫిల్లింగ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పౌర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, గ్యాస్ ఏజెన్సీల అక్రమ దందాను వెలుగులోకి తెచ్చిన తండ్రీకొడుకులను హైదరాబాద్ సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు మెచ్చుకున్నారు. “యూనిఫామ్ లేని పోలీసులా వ్యవహరించి, వ్యవస్థలోని అక్రమాలను ధైర్యంగా ప్రశ్నించిన వీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయులు. అక్రమార్కులు సామాన్యుల కష్టార్జితాన్ని దోచుకోవడమే కాకుండా, రీఫిల్లింగ్ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే చూస్తూ ఊరుకోకూడదని నిరూపించారు. ప్రతి పౌరుడు ఇంతే చైతన్యంతో స్పందిస్తే నేరస్తులు సమాజంలో తలదాచుకోలేరు. ఇలాంటి బాధ్యతాయుతమైన వ్యక్తులకు పోలీసు శాఖ ఎప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుంది” అని ఆయన అన్నారు. వినియోగదారులు కూడా తమకు అందే వస్తువుల నాణ్యత, పరిమాణంపై నిరంతరం నిఘా ఉంచాలని, గృహ గ్రాహకులుగా మారాలని పిలుపునిచ్చారు. అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కు పాల్పడేవారిపై హైదరాబాద్ సిటీ పోలీస్ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మోసం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 గానీ, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో గోల్కొండ జోన్ డీసీపీ చంద్ర మోహన్ గారు, గోషామహల్ ఎస్ హెచ్ఓ శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శనివారం ఊరేగింపుతో ముగిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 21 వ తిరుకళ్యాణ మహోత్సవము తిరునాళ్ల

**చిలుకూరు :- మే 2 (మీడియా టుడే )**

చిలుకూరు మండల పరిధిలోని రామాపురం (కట్టకమ్మగూడెం ) గ్రామంలో స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ పరా బావ నామ సంవత్సర వైశాఖ శుద్ధ భవనం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు జరుపుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తలపించే విధంగా వెంకటేశ్వర స్వామి వివాహ మహోత్సవము జరిపిస్తారు లోకకళ్యాణార్థం జరుగు వివాహము కన్నుల పండుగగా చూసి తరించుటకు వేలాది భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు ఇట్టి కార్యక్రమానికి 5 గ్రామాల ప్రజలు విచ్చేసి పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుకుంటారు ఆ గ్రామంలోని భక్తులు సుప్రభాత సేవ,ద్రవిడ పారాయణం, విఘ్నేశ్వర స్వామి అభిషేకం, అంకురారోపణ పుష్పాలంకరణ మహా నైవేద్యం ఆరగింపు సేవ, మంగళసూత్ర ధారణ తలంబ్రాలు వేస్తూ విశేష పూజలు నిర్వహించి స్వామివార్లకు పట్టు వస్త్రాలు అలంకరించి అలా ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు ఆ తదుపరి కోలాట బృందాలతో స్వామివారిని ఊరేగిస్తారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు స్వామివారిని దర్శించుకొనుట కొరకు భక్త మహాశయులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ చైర్మన్ నిగిడాల వీరయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రామాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు వేమూరి కృష్ణయ్య, సాదే.నాగేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వర్లు మరియు రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ ఉప సర్పంచ్ పాయిలి చంద్రకళ నరసింహారావు, పాలకవర్గం వార్డు మెంబర్లు అందరితో పాటుగా గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్దలు యువకులు , మహిళలు పాల్గొని వారి సహాయ సహకారాలు అందిస్తారు



# జనాగ్రహ సభను విజయవంతం చేయండి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 2:** మే 10వ తేదీన పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే జనాగ్రహ సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో ఉన్న వార్డు కార్యాలయం మరియు ఎన్టీఆర్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో, డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన జనాగ్రహ సభ సన్నాహక సమావేశంలో ప్రొఫెషనల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మరియు గచ్చిబౌలి డివిజన్ ప్రభారి బల్దా అశోక్ తో కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 10న జరగనున్న జనాగ్రహ సభ దేశభక్తి, అభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలవాలని, ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా తీసుకుని ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించాలని పిలుపునిచ్చారు. గచ్చిబౌలి డివిజన్ నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా వేగంగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. ఈ సభ మన ఐక్యత, శక్తిని చాటే వేదికగా నిలవాలని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్త ప్రజలతో మమేకమై ప్రతి ఇంటికి చేరుకుని సభకు ఆహ్వానం అందించాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారేలా కృషి చేయాలని అన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ సభకు విశేష ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఈ సభ తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి బలాన్ని చేకూర్చే, కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తుందని పేర్కొంటూ, పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీజేవైఎం, మహిళా మోర్చా, ఎస్సి, ఓబీసీ, ఎస్టీ మోర్చా నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణపై ఉక్కుపాదం

**టెలికం నగర్ నుంచి ఉర్దూ యూనివర్సిటీ వరకు ఆక్రమణల తొలగింపు**



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 2 :** ఫుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ అన్నారు. సర్కిల్ పరిధిలోనీ గచ్చిబౌలి టెలికం నగర్ నుంచి ఉర్దూ యూనివర్సిటీ వరకు ఉన్న ఆక్రమణలను టీపీఎస్ సాయి తేజ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. సర్కిల్ పరిధిలో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. ప్రతి శనివారం ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపడుతున్నామనారు. తొలగింపులో చైన్మెన్లు మోహన్, మహారాజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన నాగపద్మజ



**వరంగల్ జిల్లా బ్యూరో మే 02, మీడియా టుడే.** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని దుసముద్రం చెరువు పుటికతీత పనులను గౌరవ అధికారి నాగపద్మజ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి, కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో మొత్తం 209 మంది కూలీలు పాల్గొంటుండగా, అశోక్ నగర్ మరియు అయోధ్య నగర్ గ్రామాలకు చెందిన కార్మికులు పనిలో నిమగ్నమై ఉన్నారు. కూలీలతో మాట్లాడిన ఆమె, రోజువారీ వేతనం రూ.307 కంటే తక్కువ కాకుండా పొందేందుకు కనీసం 4 గంటలు పని చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుండి 10 గంటలలోపు పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనిప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా ఆమె ప్రత్యేకంగా విచారణ జరిపారు. కార్మికులకు నీడ, చల్లటి తాగునీరు, ప్రథమ చికిత్స పెట్టె వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి, సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, ఈసీ అరుణ్, సీటీఏ సురేష్, సుధాకర్, టీఏ రవి, వీరబాబు, ఎఫ్ఏ అరుణతో పాటు అయోధ్య నగర్‌కు చెందిన లింగమూర్తి మరియు ఇతర కూలీలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నడిగూడెం, మే 02,( మీడియా టుడే ):** మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము శనివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులు కోటయ్య, విజయరాణి, నరసింహారావు, శేషగిరిరావు, లక్ష్మీనరసింహాచార్యులను ఈ సందర్భంగా పట్టు శాలువలతో సన్మానించారు. తమ శిష్యులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువుల విద్యా బోధన, ప్రోత్సాహము, సహకారంతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజి, అనిల్, నవీన్, చంద్రారెడ్డి, ఎకలాస్కాన్ పేట, తండా సర్పంచులు దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, కోదండ రామాపురం సర్పంచ్ బొబ్బిలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముగ్గురు సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# ప్రజలు ఆరోగ్య సేవలపై అవగాహన పెంపొందించుకోవాలి



**వరంగల్ జిల్లా బ్యూరో మే 02,మీడియా టుడే.** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు గారి ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్, నర్సంపేట పట్టణంలోని భానుజీపేట పరిధిలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (నర్సంపేట-2)లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నపిల్లల నుంచి యువత వరకు ప్రతి ఒక్కరు నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం టీకాలు వేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. టీకాల ద్వారా క్షయ, పోలియో, కామెర్లు, కోరింత దగ్గు, ధనుర్వాతం, మెదడు వాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. పుట్టిన శిశువు నుంచి 16 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి బిడ్డకు ప్రభుత్వం అందిస్తున్న టీకాలను తప్పనిసరిగా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా ఎండాకాలంలో ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో నీళ్ల విరేచనాలు, వాంతులు, జ్వరం వంటి వ్యాధులు ఎక్కువగా కనిపించే అవకాశముందని తెలిపారు. ఈ వ్యాధులను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, శుభ్రమైన ఆహారం మరియు తాగునీరు వినియోగించడం అవసరమని సూచించారు. ఏవైనా లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి తగిన చికిత్స పొందాలని కోరారు. హెల్త్ ఎడ్యుకేటర్ వసంత మాట్లాడుతూ, ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వారు వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరం తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా, ఉదయం 10 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ప్రయాణాలు చేయాలని ప్రజలకు సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తలకు రుమాలు, టోపీ లేదా గొడుగు వాడాలని సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న "ఆరోగ్య మహిళ క్లినిక్" సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్లినిక్‌లలో ఉచిత పరీక్షలు, చికిత్సలు అందించబడుతున్నాయని, రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధులపై కూడా ప్రత్యేక పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అరుణ, శ్రీవాణి, ఆశా కార్యకర్తలు కోమల, రామ, శ్రీలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు భూమి హక్కులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైనప్రతిఒక్కరికి భూమి హక్కు కల్పిస్తాం

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రసత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి మే 2 :** వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తూ రైతులకు అండగా నిలబడుతున్నామ నిభూపాలపల్లిశాసనసభ్యులుగండ్రసత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిస్తామని తెలిపారు. సాదా బైనామా భూములకు కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు పట్టాలిస్తే రైతుకంటఆనందం వెల్లివిరుస్తుందని పేదలు దున్నుకునే భూములకు పట్టాలు ఇచ్చేందుకుసీఎం అంగీకరించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నట్లయితే అటువాటికి శాశ్వత భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాల నిసూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అట్టిక ార్యక్రమాలన సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరుఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్య సేవలుపొందాలని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత మందులు వాడే దానికంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకొని జాగ్రత్త పడటం మంచిదని సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 12 కోట్లతో ఎమ్మారై, 3.40 కోట్లతో సిటీ స్కాన్, 40 లక్షలతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 165 రకాల పరీక్షలు చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయనితెలిపారు. నూతనంగా క్యాజువాలిటీ నిర్మాణానికి అలాగే1.90 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయాన్ని సమకూర్చుకొని ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మిస్తున్నామని, అలాగే 50 కోట్లతో ఏటీసీ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 600 ఏటిసి కేంద్రాల నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి 2,700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని రానున్న రోజుల్లో జాబ్ మేళా నిర్వహించి మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో సింగరేణి సౌజన్యంతో 36 కోర్సుల్లో వృత్తి నైపుణ్యం శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్12వ తేదీన పాఠశాలలు పున ప్రారంభం రోజున విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేసేలాచర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలునిర్వహిస్తున్నామని అన్ని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 200 శాతం డైట్ చార్జీలు,40% కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లుతెలిపారు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు చేపట్టామని, 18 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కొడవటంచ దేవాలయాన్నిమ రోయాదగిరి గుట్టలాగా అభివృద్ధిచే ేసనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు కచ్చితంగా జిల్లాను అభివృద్ధి చేయాలనిఅభివృద్ధిలో మనందరం పోటీ పడాలని ఆయన స్పష్టం చేశారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించా మని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించిశాఖ లవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైదిశా నిర్దేశంచేసిఅమల ంచేస్తున్నామన్నారు ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా లిలిఅరైవ్ ... అలైవ్" కార్యక్రమం నిర్వహిం చి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగానిర్వహించాలని తెలిపారు .క్షేత్రస్థాయివరకు అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలపై ప్రజలకుఅవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుకావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం నేతన్న భద్రత భీమా క్రిందఇద్దరికి 10 లక్షలు పంపిణీ చేశారు. అలాగే దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య ,అన్ని శాఖల జిల్లాధికారులు,తహసీల్దార్లు, ఎంపిడిఓలు,కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

**ప్రజా సంక్షేమం ముసుగులో రాజకీయాలతో తగవు**

**ఈనెల 12న నర్సంపేటలో కామ్రేడ్ ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవ ముగింపు సభ**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 02,మీడియా టుడే.** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాసంక్షేమశీ ముసుగులో రాజకీయాలు చేయడం తగదని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతులు పండించిన మొక్కజొన్నలు వరి ధాన్యాన్ని మద్దతు ధరతో భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తలు సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వార్థపూరిత విధానాలతో రాజకీయాలను అవినీతిమయంగా మార్చివేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా విధానాలను రూపొందించి పాలన కొనసాగిస్తూ అధికార పబ్బాన్ని గడుపుతున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేరన్నారు. ఒకవైపు యుద్ధాలు, మతోన్మాదం మరోవైపు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వినాశకరంగా మారాయి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విలువలను పెంపొందించడానికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మార్క్సిస్ట్ నాయకుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను మే 12న నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ గ్రౌండ్లో జరగనున్నదని దీనికి పార్టీ జాతీయ నేతలు వివిధ వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు సామాజిక వేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారశీ నిర్వహించి జయప్రధాని కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న కుసుంబా బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు దామ సాంబయ్య అనుమాల రమేష్ బత్తిని కుమారస్వామి మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నియోజకవర్గ స్థాయి సభలు
## అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి
### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాదు, మే 02: (మీడియా టుడే ప్రతినిధి):**
అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు అయినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం బోధన్ పట్టణం ఆచన్ పల్లిలోని ఏ.ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించిన బోధన్ నియోజకవర్గ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అనుభవాలను తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడానికి, సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని అన్నారు.ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/–కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఇంకనూ అర్హులు మిగిలి ఉంటే మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన వారికి ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ళ మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ దశల ఇంటి నిర్మాణ స్థితిని లబ్ధిదారులు వారే స్వయంగా సెల్ఫ్ ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఇందిరమ్మ వెబ్ సైట్ లో అప్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకాన్ని త్వరలో అమలు చేయనుందని వివరించారు. ప్రొపెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని, బడి బయటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తోందని, ఇందులో భాగంగానే ఇటీవలే బోధన్ శివారు బెల్లాల్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం, మొక్కజొన్న సేకరణ జరుపుతున్నామని అన్నారు. ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట కోల్పోయిన బాధిత రైతులకు పరిహారం అందజేయబడుతుందని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. జిల్లాలో అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇసుక అవసరం ఉన్న వారు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ, బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎనలేని సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమిషన్ రూపంలో సమకూరిన రూ.3.80 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఐసిడీఎస్ ద్వారా వంద అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు సెల్ ఫోన్లు అందజేశారు. ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేశారు. ఈ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యూఓ పద్మ, ఏసీసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 2, 2026:**



నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలుపు మందులు, నకిలీ, నిషేధిత విత్తనాల నియంత్రణపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సాగు చేసే పంటల దిగుబడికి అవసరమైన మెలకువలను అందించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన, నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిషేధిత కలుపు మందుల వినియోగం, తత్ఫలితంగా కలిగే నష్టాలపై వివరించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు నియంత్రణపై టాస్క్ ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, విత్తన, క్రిమిసంహారక విక్రయ డీలర్లు, దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, పంట సాగులో శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, వినియోగం నియంత్రణపై సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. గత సంవత్సరం నకిలీ విత్తనాల లభ్యత ఆధారంగా నకిలీ విత్తనాలను నిల్వచేసే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
### అబద్ధాల హస్తంను తరిమి కొట్టాలి - మే 10 న ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు వెల్లడి



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి మే 2**
ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను వంచించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారప రాజు రాంచందర్ రావు ధ్వజమెత్తారు. శనివారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోనీప్రగతి రిసార్ట్స్ లో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశానికి, మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన అభయహస్తం హామీలు ఇప్పుడు అబద్ధాల హస్తంగా మారాయని రాంచందర్ రావు విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. అదే విధంగా రైతు భరోసా, రుణమాఫీ అందక రాష్ట్రంలోని రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల ఊబిలో కూరుకుపో తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి విషయంలో కూడా ప్రభుత్వం మాట తప్పిందని ఆయన ఆరోపించారు.మే 10 న ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనఈ నెల మే 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నట్లు రాంచందర్ రావు వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా సుమారు రూ. 7,800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. వరంగల్‌లోని మామ్నూర్ విమానాశ్రయ పనులకు శంకు స్థాపన చేయడంతో పాటు, ఎంతో కాలంగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీని ప్రధాని ప్రారంభించనున్నారని పేర్కొన్నారు .అభివృద్ధికి ఊతం ఇచ్చే భారీ బహిరంగ సభప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించనున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారప రాజు రామచందర్ రావు తెలిపారు .రాష్ట్ర అభివృద్ధి కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలంతా ఇప్పుడు 'డబుల్ ఇంజిన్ సర్కార్' వైపు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి ప్రజలు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్,జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు , లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, సర్పంచులు బక్కయ్య గారి యాదగిరి, ఆకుల రమేష్, బిజెపి ముఖ్య నేతలు పబ్బ సత్యం గుప్తా, చింతల శేఖర్, వెల్మల సిద్ద రాములు, అవినాష్ రెడ్డి, గోల్పర్తి బాపూరెడ్డి, ఫర్టిలైజర్ రమణ, భానుచందర్ , తీగల శ్రీనివాస్ గౌడ్, రాంపూర్ ప్రవీణ్, నరేందర్, బాసం అనిల్, కన్నయ్య, నాగరాజు, సంతోష్, యాదగిరి యాదవ్,తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి
### రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 2 2026:**
మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగాన్ని వ్యతిరేకించి యువత మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఎం ఎం గార్డెన్స్ లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్ అవగాహన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు నష్టాలను తెలుసుకొని సరైన మార్గంలో మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చట్టపరమైన పరిణామాలు, సామాజిక ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు గుర్తించినట్లయితే వారి సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయం అందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, సమాజంలో సన్మార్గాలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం జరిగినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని తెలిపారు. అనంతరం డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించే గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ రఫీక్ దూకుడు
### రామంతపూర్‌లో మెయిన్ వాల్ సమస్యకు శాశ్వత పరిష్కారం!
### - ప్రజల ఇబ్బందులకు ముగింపు - నాయకత్వంతో ముందుండి పని పూర్తి చేసిన మహమ్మద్ రఫీక్

**ఉప్పల్, మే 2 (మీడియా టుడే ప్రతినిధి):**
రామంతపూర్ శ్రీ రామకాలనీ, స్ట్రీట్ నెంబర్ 15లో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న మెయిన్ వాల్ సమస్యకు ఎట్టకేలకు పూర్తిగా చెక్ పడింది. ఎన్నోసార్లు అధికారులను ఆశ్రయించినా పరిష్కారం కాని ఈ సమస్యకు మహమ్మద్ రఫీక్ జోక్యంతో ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించింది.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ ఎప్పుడూ ముందుండే రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని, సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ పనులను వేగవంతం చేసి దగ్గరుండి పూర్తి చేయించారు. ఆయన చొరవ,



పట్టుదల స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది.ఇంతకాలం నిర్లక్ష్యం చూపిన అధికార వ్యవస్థకు గట్టి హెచ్చరికగా ఈ పరిణామం నిలిచింది. ప్రజల హక్కుల కోసం రాజీ పడని పోరాటంతో, మాటలకే పరిమితం కాకుండా పనులతోనే సమాధానం ఇచ్చే నాయకత్వాన్ని మహమ్మద్ రఫీక్ మరోసారి నిరూపించారు.రామంతపూర్ అభివృద్ధి పథంలో ఇది మరో కీలక మైలురాయిగా నిలిచింది.

# గర్భిణీ స్త్రీలు,చిన్నారుల తల్లులు అంగన్వాడీలను వినియోగించుకోవాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్**

**గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో పాలు,గుడ్లు పంపిణీ**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 02**

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పోషక ఆహార పదార్థాలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు వినియోగించుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సూచించారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులకు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్,అంగన్వాడీ టీచర్ ఫాతిమాతో కలిసి పౌష్టిక ఆహారంతో పాటు పాలు, గుడ్లు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే ఆహార పదార్థాల్లో ఎన్నో రకాల పోషక విలువలు ఉంటాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు,గర్భిణీ స్త్రీలు చిన్నారుల తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**కౌన్సిలర్ వంగూరి గోపి**



**కోదాడ,మే 02 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణంలోని తమ్మర మూడవ వార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని అ వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి జిల్లా కలెక్టర్‌ను కోరారు. శనివారం కోదాడ పట్టణంలో జరిగిన ఒక అధికారిక కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, పాఠశాల భద్రత కొరకు ప్రహరీ గోడ నిర్మాణం మరియు వంటగది నిర్మాణ ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.?కౌన్సిలర్ విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే వంటగది మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి / మీడియా టుడే మే 2**

నియోజకవర్గంలోని రేగొండ కొత్తపల్లి గోరి మండలాలలోని భాగిర్తిపేట,మడతపల్లి, పొనగండ్ల, రంగయ్యపల్లి, పోచంపల్లి,రేపాక పల్లి,నాగుర్లపల్లి, కనిపర్తి,రాయపల్లి ,దమ్మన్నపేట, రూపిరెడ్డిపల్లి చెన్నాపూర్, దామరంచపల్లి, రాజక్కపల్లి, నిజాంపల్లి, కొత్తపల్లిగోరి ,జగ్గయ్యపేట,తిరుమలగిరి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు,వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పీఎం 18 నుండి 20 వరకు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు,కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డి.ఎం సివిల్ సప్లై అధికారులు,డి.సి.ఓ ,ఆయా మండలాల ఎమ్మార్వోలు,ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య ,కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ,స్థానికప్రజాప్రతినిధులు ౦ైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

**-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ,మే 02 (మీడియా టుడే)-:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, త్రాగు నీరు, విద్యా, వైద్యం లపై అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని అధికారులు మానిటరింగ్ చేస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి ఏ విధంగా పరిష్కారం చేయాలనేది కార్యచరణ తో ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు..గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించాలని తెలిపారు. పిహెచ్సి లను బలోపేతం చేసే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బందితో గ్రామాలలో వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కోదాడ ఏరియా హాస్పిటల్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబం రోడ్డున పడుతోందని. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. పోలీస్, రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహిం చాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి ఉత్తీర్ణత లో కోదాడ నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన మండలం వారి టపరులకు మార్కుల ఫోటోతో కూడిన మెమొంటోలు అందజేశారు. తదుపరి అంగన్వాడి, వైద్యశాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, డీఎఫ్ ఓ సతీష్, ఆర్డీవో సూర్యనారాయణ ఎస్సీ డీడీ దయానందరాణి మున్సిపల్ కమిషనర్ రమాదేవి అడిషనల్ పిడి సురేష్, అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 2, 2026:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల నియోజకవర్గస్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడం జరుగుతుందని, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 వేల టన్నుల ధాన్యం నిల్వ చేసేందుకు గోదావరి అందుబాటులో ఉన్నాయని, బయట నుండి ధాన్యం రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ప్రజల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ పథకంలో అర్హులైన నిరుపేదలకు మాత్రమే పథకం వర్తించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా నిధుల నుండి 50 కోట్ల రూపాయలు, ప్రభుత్వం దాదాపు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అదనపు గదులు, భోజనశాల లతో పాటు విద్యార్థినులకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం 200 నుండి 300 మంది విద్యార్థులు చేరారని, జిల్లాకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కాగా అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే, ఆశ్రమ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు మంచిర్యాల పట్టణంలో నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి ద్వారా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, కరకట్ట మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా ప్రజలతో పాటు సమీప ప్రాంతాల ప్రజల కొరకు మంచిర్యాల పట్టణంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు వైద్య చికిత్సల నిమిత్తం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్ళకుండా స్థానికంగా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీటితో పాటు వ్యవసాయ రంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. మనిషి చనిపోయిన తర్వాత అంత్యక్రియలకు నిరుపేదలకు ఇబ్బందులు పడకుండా మంచిర్యాల పట్టణంలో మహాప్రస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రణాళికాబద్ధంగా అత్యంత వేగవంతంగా పనులు పూర్తి చేసిన అధికారులు, ఇంజనీర్లు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 92 వేల రేషన్ కార్డులలోని దాదాపు 2 లక్షల 73 వేల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

**కేంద్ర ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ ధరను తక్షణమే ఉపసంహరించుకోవాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు డిమాండ్**



**మోతే మే 2 (మీడియా టుడే)–:** ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ ధరలను పెంచడం సమంజసం కాదని తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరిం చుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను 993 రూపాయలకు, వంట గ్యాస్ ధర 50కి పెంచడం దుర్మార్గం అన్నారు. గ్యాస్ ధర పెంపు మూలంగా రోడ్డు పక్కన తోపుడుబండ్ల టిఫిన్ సెంటర్స్, హోటల్స్, టీ స్టాల్సులలో ఇప్పటికే ధరలు పెంచారని నిన్న పెరిగిన ధరలతో మరింతగా పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇంతటితో ఆగక పెట్రోల్, డీజిల్ కూడా పెరుగుతుందని ప్రచారం జరుగుతున్నదని ఇది కూడా పెంచే ప్రమాదం ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. వీటి ధరల పెంపు మూలంగా ప్రజలపై పెను భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్లవ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోనికి వెళుతుందని, పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ఒకపక్క ధరలు పెరగవు అంటూనే పెద్ద ఎత్తున పెంచడం ప్రజలను మోసం చేయడం తప్ప మరోటి కాదని ఆరోపించారు. దీని ప్రభావం అన్ని రంగాల పై పడుతుంది. కాబట్టి పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై టాస్కోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ప్రతినిధి 02 మే,2026**

పిడి (ఊణ) యాక్ట్ కింద కేసులు నమోదు కఠిన తరం చేయాలినకిలీ విత్తనాల రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి కలెక్టర్.మెదక్ జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడటం. విత్తన కంపెనీలు/డీలర్లకు కఠినమైన నిబంధనలు పెట్టడం. తథ్యం.వానాకాలం కు సంబంధించి ఎరువులు పురుగు మందులు రైతులకు సరిపడా నిలువలు ఉండాలి.కలెక్టరేట్ కార్యాలయంలో నకిలీ విత్తనాల నిర్మూలన వానాకాలం 2026 లో పర్యవేక్షణ మరియు అమలు కోసం విత్తనాలు మరియు ఎరువుల కన్వర్జెన్స్ సమావేశం కలెక్టర్మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.నకిలీ విత్తనాల రహిత మెదక్ జిల్లా గా తీర్చిదిద్దాలని,నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై టాస్కోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు షురూ చేసి.పిడి (ఊణ) యాక్ట్ కింద కేసులు నమోదు కఠిన తరం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్. సీడ్ కార్పొరేషన్ల సమన్వయంతో వానాకాలం 2026 లో పర్యవేక్షణ మరియు అమలు కోసం విత్తనాలు మరియు ఎరువుల కన్వర్జెన్స్ సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ, డీఎస్పీలు మెదక్ ప్రసన్న కుమార్, తూప్రాన్ నరేందర్ గౌడ్ ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ రుద్ర మూర్తి, సంబంధిత వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలని మెదక్ జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడటం , వచ్చే వానాకాలం పంటలకు ఎరువులు పురుగుమందులు రైతులకు బఫర్ స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు.స్పూరియస్) విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టడం కోసం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించామని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, “నకిలీ విత్తనాల రహిత జిల్లా” సాధన దిశగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, సీడ్ కార్పొరేషన్లు (టీ ఎస్ ఎస్ డీ సీ /టీ ఎస్ ఎస్ ఓ సి ఏ), రవాణా శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు . జిల్లాలో 01 జిల్లా స్థాయి బృందం, 03డివిజనల్ స్థాయి బృందాలు, 21 మండల స్థాయి బృందాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 334 రిటైల్ విత్తన దుకాణాలు, 41 విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, 334 లైసెన్సు కలిగిన విత్తన హోల్డర్లు ఉన్నారని. ముఖ్యంగా పత్తి, వరి పంటలలో నకిలీ విత్తనాల సమస్య ఎక్కువగా ఉన్నందున, సీజన్ మొత్తం కఠిన తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించామని



తెలిపారు. నకిలీ విత్తనాలు అనగా లైసెన్సు లేని సంస్థలు తయారు చేసినవని అనధికారికంగా విక్రయించబడినవి అని సరైన లేబులింగ్ లేని ప్యాకెట్లు, గడువు ముగిసినవి, ఉంటాయని టాస్కోర్స్ తనిఖీలలో సుదీర్ఘ పరిశీలన చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై పిడి (ఊణ) యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 2026 వానాకాలంలో సుమారు 03 లక్షల 26ఎకరాల్లో సాగు అంచనా వేయగా, దానికి సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు: రైతులకు ఎరువుల కొరత లేకుండా మార్క్ఫెడ్ (హీూ=ఖఖీజుణ) ద్వారా తగిన నిల్వలను ముందే సిద్ధం చేస్తున్నామన్నారు.ముఖ్యంగా రైతులు విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, లూజ్ విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని రైతులకు సూచించారు. టాస్క్ ఫోర్స్ బృందాలు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం లక్ష్యంగా ముందుకు పోలన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ, రెవిన్యూ పోలీస్ యంత్రాంగం టాస్కోర్స్ బృందాలుగా ఏర్పడి నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ముందుగా జిల్లా వ్యవసాయ విభాగం టెక్నికల్ సీడ్స్ అధికారిని వందన జిల్లాలో విత్తన చట్టాలు, వాటి అమలు, టాస్కోర్స్ బృందాలు ఏర్పాటు, ఈ అంశాలపై ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు సుదీర్ఘంగా వివరించగా, ఫర్టిలైజర్ వ్యవసాయ అధికారిని. హర్ష ఎరువులు పురుగు మందులపై బఫర్ స్టాక్, అనుమతి లేని కలుపు మందు విక్రయాలు జరగకూడదని, నాణ్యమైన ఎరువులు పురుగు మందులు తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ అకుల్ కుమార్ జైన్, తాసిల్దారులు,వ్యవసాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, డీఎస్పీలు, సి.ఐ.లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా జనగణన కార్యక్రమం చేపట్టాలి

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 2**

చిన్నంబావి మండలంలో – జనగణన ట్రైనింగ్ కార్యక్రమం.వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ దగడ పాఠశాలలో జనగణన ట్రైనింగ్ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో మండల ప్లానింగ్ & స్టాటిస్టిక్స్ అధికారి మహేశ్వరి మరియు, సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు సెన్సస్ కిట్లు పంపిణీ చేశారు.అలాగే జనగణన కార్యక్రమానికి చార్జ్ ఆఫీసర్గా ఉన్న తహశీల్దార్ శ్రీనివాసులు. ఫీల్డ్ ఆఫీసర్లు నాగరాజు , రవి సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించారు.ఈ సందర్భంగా జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా



నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు వివరించి, అధికారులు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

# నీలగిరి చెట్లు నరికితే రూ. 10 వేల జరిమానా.. 3 నెలల జైలు!

**ముజాహిద్‌పూర్ గ్రామస్తులకు అటవీ శాఖ, గ్రామ పంచాయతీ హెచ్చరిక**



**కల్హర్, మే 02 (మీడియా టుడే):** నీలగిరి చెట్లు నరికితే రూ.10 వేలు జరిమానా 3 నెలలు జైలు శిక్ష విధించాలని ముజాహిద్ పూర్ పరిధిలోని ప్రజలకు అటవీ శాఖ, గ్రామ పంచాయతీ హెచ్చరిక జారీ చేశారు.శనివారంనాడు మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామం 'దొంగ చింత' అటవీ ప్రాంతంలో గల నీలగిరి ప్లాంటేషన్‌ను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల పేరుతో అక్రమంగా చెట్లను నరికినట్లు తేలితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.అటవీ శాఖ అధికారులు రవి, నాగార్జునలు ఈ మేరకు ముజాహిద్‌పూర్ గ్రామ సర్పంచి చంద్రభూపాల్ రావుకు గ్రామస్తులకు అధికారికంగా వినతి పత్రం అందజేశారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న సీనియర్ జర్నలిస్ట్‌కు సన్మానం



**నారాయణఖేడ్, మే 2:** నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ సత్తార్ ఈ నెల 5వ తేదీన హజ్ యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా, ఆయనకు తోటి జర్నలిస్ట్ మిత్రులు శనివారం పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో పూలమాల శాలువలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సత్తార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన యాత్ర విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మానిక్ ప్రభు, అమృత్, కౌసర్, వెంకటేశం, హసీబ్ పటేల్, విఠల్, మధుసూదన్, గోవర్ధన్, ఆసిఫ్, మజర్, వాజీద్, సయీద్, ప్రతాప్, చోటు, రాములు, ఇబ్రహీం, రషీద్, లతీఫ్, ఖైసర్ పాల్గొన్నారు. అలాగే స్థానికులు బాబు ఖాన్, రజాక్, రషీద్, బాబా, ఖదీర్ తదితరులు హాజరయ్యారు.

## పదవ తరగతి మండల టాపర్‌కు సన్మానం



**నడిగూడెం, మే 02 (మీడియా టుడే);** నడిగూడెం మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో బొమ్మిడి మైథిలి 560 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా శనివారం కోదాడలో జరిగిన ఒక కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందజేసి అభినందించారు. అలాగే తల్లిదండ్రులను శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం చేసిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఎంఈఓ.వనం సత్యనారాయణ,హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దగ్గ ఉపేందర్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**మీడియా టుడే మధిర:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో మొక్కులు చె ల్లించుకున్న భక్తులు. ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ప్రాతఃకాల అర్చనలు సర్వాంగ అభిషేకాల స్వామివారికి నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పొంగళ్ళ పొంగించి స్వామివారికి నివేదించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. యాసవిని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఇబ్బందులేకుండా పలు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవ్ శర్మ, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

**కల్వకుర్తి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్**

**రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పరిశీలన**




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 02** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను శనివారం మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులతో పాటు సంబంధిత గుత్తేదారుకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఏజాస్ వెంట రాఘవేంద్ర కాలనీవాసులు ఉన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

మీడియా టుడే

ఆదివారం, మే 3, 2026

## తిమ్మారెడ్డి వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్నఉపాధ్యాయులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 2**

చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో శనివారం మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమారుడు గణేష్ రెడ్డి ఉ సాయి సుమన రెడ్డి రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు అనుకలి శివరాముడు, ఎస్ శ్రీనివాసులు,కే జగన్ మోహన్,డి బాలరాజు, రామచందర్, మోహన్ యాదవ్, శివకృష్ణ,జయ రాములు, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో ఇంకా మంచి ర్యాంకులు రావాలి -తేజస్ నంద్ లాల్ పవార్

**కోదాడ, మే 02 (మీడియా టుడే)–:**



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడకు చెందిన విద్యార్థిని కట్టెకోలా పూజశ్రీ 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి పరీక్షల్లో 567 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. అందులో భాగంగా పూజశ్రీకి ప్రత్యేక గౌరవ సన్మానం అందజేశారు.ఈ గణసన్మానం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, ఆర్డీఓ ఆధ్వర్యంలో మరియు ఎంఈఓ కోదాడ నాయకత్వంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పాఠశాల తరపున విప్పర్ల శ్రీనివాస్ (స్కూల్ అసిస్టెంట్ – హిందీ) పాల్గొని విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పూజశ్రీ ప్రతిభను ప్రశంసించారు.

## బన్నాల గీత దూకుడు

**మహిళా నాయకత్వం సత్తా చాటిన చిల్కానగర్ పార్కుల అభివృద్ధి!**

**సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక పార్క్**

**వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల సదుపాయాలు ఏర్పాటు**



**ఉప్పల్, మే 2 (మీడియా టుడే ప్రతినిధి):**

చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లలో పార్కుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర నగర్ మధ్యలో ఉన్న ఉద్యానవనాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నారు.మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హార్టికల్చర్ సిబ్బందితో కలిసి పనులను పరిశీలించారు. పార్కులో వాకింగ్ ట్రాక్, బెంచీలు, పూల మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు.ఈ పార్కును సీనియర్ సిటిజన్స్ పార్క్‌గా అభివృద్ధి చేస్తూ, క్యారమ్స్, చెస్ సదుపాయాలు కల్పిస్తున్నారు. పిల్లల ఆట పరికరాలు, మహిళల కోసం ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయనున్నారు. పార్క్ మధ్యలో గజిబో నిర్మాణం కూడా చేపడుతున్నారు.వచ్చే వారంలో పార్క్ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మోడీ సభకు సన్నాహాలు వేగం

**బీజేపీ కార్యాలయంలో సమీక్ష**

**- పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 10న బహిరంగ సభ**

**సన్నాహక సమావేశంలో పాల్గొన్న తెలంగాణ సంపత్**



**ఉప్పల్, మే 2 (మీడియా టుడే ప్రతినిధి):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 10న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు సంబంధించిన సన్నాహాలపై సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ సంపత్ పాల్గొని, సభను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. భారీగా ప్రజలను సమీకరించడం, ఏర్పాట్లు పక్కాగా చేయడం, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై దృష్టి సారించారు.సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర సర్కిల్ మే 02**

ప్రజల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక మేడ్చల్ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం కీసర కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. కీసర ఆర్ డి ఓ రాజేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక కొత్త పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. 384 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వ్యవసాయ, విద్యుత్, సివిల్ సప్లై, హౌసింగ్ శాఖ అధికారులు తమ శాఖల పరిధిలోని వివిధ పథకాల పురోగతిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, ఆర్టిఏ నెంబర్ జయపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష, వివిధ మండలాల తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూరు గ్రామంలో కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కు స్పాన్సర్ చేసిన వడ్డేమాన్ రామకృష్ణ

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 2**




కొప్పునూరు గ్రామంలో కే.పీ.ఎల్. క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతిగా గెలుపొందిన "జైశ్రీరామ్ టీం"కు 6016/– రూపాయలు వడ్డేమాన్ రామకృష్ణ ఇవ్వడం జరిగింది రెండో బహుమతి గెలుపొందిన టీంకు వడ్డేమాన్ రామకృష్ణని స్పాన్సర్ చేయడం జరిగింది కొప్పునూరు గ్రామంలో టోర్నమెంట్ కు సహకరించి మొదటి బహుమతి, 6016/– రూపాయలు, రెండవ బహుమతి పట్టు టీమ్ కు 4016 /–రూపాయలు ఇచ్చి యువతను ప్రోత్సహించినటువంటి వడ్డేమాన్ రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా క్రికెట్ లో విన్నర్స్ కు మరియు రన్నర్స్ కు ట్రోఫీ కప్స్ బహుమతులు గా ఇచ్చినటువంటి వాటర్ మ్యాన్ గోపాల్ కిప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు అలాగే "పట్టు" టీమ్ వాళ్లకు కూడా విన్నర్ కు1000/– రూపాయలు రన్నర్స్ కు 1000/– రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది... "పట్టు "టీమ్ వాళ్లకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు.ఇలాగే ప్రతి ఒక్కరూ గ్రామంలో యువతను ప్రోత్సహిస్తూ ముందుకు రావాలని కోరుకుంటూ ఈ క్రికెట్ నిర్వహించినటువంటి మేనేజ్మెంట్ కు ధన్యవాదాలు..."11 స్టార్ టీం" కూడా చాలా చక్కగా ఆడింది. నెక్స్ట్ టైం ఇంకా చక్కగా ఆడి గెలవాలని కోరుకుంటున్నారు. కే.పీ.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూచారు.

# ప్రజా పాలనతో వేగవంతమైన అభివృద్ధి

**- అధికారులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి దిశానిర్దేశం**



**నారాయణఖేడ్, మే 2:**

ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారులు–– ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. స్థానిక సాయి బాబా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'ప్రజా పాలన –– ప్రగతి ప్రణాళిక' నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రగతి ప్రణాళికలు సిద్ధం చేయాలని, అభివృద్ధి పనులను జాప్యం లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.సమావేశంలో ప్రజా పాలన దరఖాస్తుల పురోగతిపై చర్చించడంతో పాటు, పెండింగ్ పనులు, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ సెట్

**33 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ అమలు**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**



**నిజామాబాదు, మే 02 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ సమీపంలో మే 03 తేదీ (ఆదివారం)రోజున తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ సెట్ – 2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఇట్టి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు గలదు. జిల్లాలోని మొత్తం 33 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్(పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి ) అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధం. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో మే03, నుండి (ఉదయం 06:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు) సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ షాపులు , స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు , సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని , కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.

## ఎంబిబిఎస్ లో గడియారం అక్షయ కు గోల్డ్ మెడల్



మందమర్రి / మీడియా టుడే మే 02, 2026:

టిపిసిసి జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి – పల్లవి దంపతుల కుమార్తె డాక్టర్ గడియారం అక్షయ గోల్డ్ మెడల్ సాధించింది. శుక్రవారం హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అక్షయ ఎంబిబిఎస్ పట్టాను, గోల్డ్ మెడల్ ను అందుకుంది. ఈసందర్భంగా ఆమె తండ్రి టిపిసిసి జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఎంబిబిఎస్ లో తన కుమార్తె అక్షయ గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటూ, వైద్యురాలిగా పేద ప్రజలకు ఉచిత సేవలు అందించేందుకు ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గడియారం అక్షయ ను ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, టీపీసీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి - అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి.**



**ములుగు ప్రతినిధి మే 02.05.2026 (మీడియా టుడే )** విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు వ్యవసాయ రైతులు,ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 1వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, టీజీఎన్పీడీసీఎల్ ఎస్ ఈ బిక్షపతి లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల బారీ నుంచి రక్షణ పొందేందుకు తగు జాగ్రత్తలను తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు. వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం,పంపుసెట్లను,విద్యుత్ మోటర్లను,ఇనుప పైపులను, ఫుట్ వాల్ లను ఏమరపాటుగా తాకకూడదని,వాటిలో విద్యుత్ ప్రసారం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్వీయ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలను ,తెగిపడిన తీగలను,స్టార్టర్ డబ్బాలను ముట్టుకోకూడదని,తెగిపడిన తీగలు చెట్ల కొమ్మలకు తాకి అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఇంటి ఆవరణలో జి ఐ వైర్ ను ఉపయోగించి తడి బట్టలను ఆరవేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు.ముందుగా ఎస్ ఈ బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరి చేయడం అత్యంత ప్రమాదకరమని, వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తం భాలను ఎట్టి పరిస్థితిలో ఎక్కరాదని విద్యుత్ శాఖ సిబ్బంది కి వెంటనే తెలియజేయాలని అన్నారు.ఎవరికైనా కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గర్లోని వ్యక్తులు వారిని రక్షించాలని ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదని, విద్యుత్ ప్రవహించని వస్తువులతో కరెంట్ షాక్ కు గ్రీన్ వ్యక్తిని వేరు చేయడం సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి ఈ పి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్ పర్సన్ ఆసియా షహీన్, డి.ఎస్.పి రవీందర్, డిపిఆర్ఓ రఫిక్, డి డబ్ల్యు ఓ ప్రేమలత,ఏటూరు నాగారం డి ఈ ఎన్ పురుషోత్తం, ములుగు ఏడిఈఎన్ వేణుగోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్షాద్ ఖాన్ సాన్నిధ్యంలో బీరప్పగడ్డలో హజ్ యాత్రికులకు ఘన సన్మానం

**మక్కా--మదీనా యాత్రకు బయలుదేరుతున్న నాలుగు కుటుంబాలు**

**ఐక్యత, శాంతి కోసం ప్రార్థనలు చేయాలని పిలుపు**




**ఉప్పల్, మే 2 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్‌కు చెందిన నాలుగు కుటుంబాలు ఈ సంవత్సరం పవిత్ర హజ్ యాత్ర కోసం మక్కా, మదీనా నగరాలకు బయలుదేరుతున్న సందర్భంగా ఎక్ మినార్ మస్జిద్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని, యాత్రకు వెళ్తున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. హజ్ యాత్ర జీవితం లో ఒక పవిత్రమైన, అరుదైన అవకాశం అని పేర్కొన్నారు.మక్కా, మదీనా పవిత్ర భూముల్లో ప్రార్థనలు చేసే సమయంలో బీరప్పగడ్డ డివిజన్ ప్రజలందరి ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని కోరారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ట్రాఫిక్ హెచ్చరిక

**ఉప్పల్‌లో ప్రత్యేక మార్గమార్పులు - మే 3న భారీ రద్దీ అవకాశం**

**భారీ వాహనాలకు మార్గమార్పులు, ప్రజలకు సూచనలు**

**ఉప్పల్, మే 2 (మీడియా టుడే ప్రతినిధి):** భారత ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)--2026 క్రికెట్ మ్యాచ్‌లు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఏప్రిల్ 5, 13, 18, 21 మరియు మే 3, 6, 22 తేదీల్లో నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మార్గమార్పులు అమలు చేస్తున్నారు.మే 3న సన్‌రైజర్స్ హైదరాబాద్ - కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నాగోల్ నుంచి హబ్సిగూడ, బోడుప్పల్ నుంచి అంబర్‌పేట్ మార్గాల్లో రద్దీ ఉండే అవకాశం ఉందని తెలిపారు.లారీలు, డంపర్లు, ట్రక్కులు, నీటి ట్యాంకర్లు, ప్రైవేట్ బస్సులు, ట్రాక్టర్లు వంటి భారీ వాహనాలను వివిధ మార్గాల ద్వారా మళ్లించనున్నారు. ఘట్‌కేసర్, ఎల్‌బీనగర్, తార్నాక, రామంతాపూర్ వైపుల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు.ప్రేక్షకుల కోసం మైదానం పరిసరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చెల్లుబాటు అయ్యే అనుమతిపత్రం లేని వాహనాలను తనిఖీ కేంద్రాల వద్దే నిలిపివేస్తారు.ప్రజలు వీలైనంతవరకు ఉప్పల్ మార్గాలను నివారించి, ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు వంటి ప్రజా రవాణా సౌకర్యాలను వినియోగించాలని మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా ప్రయాణ ప్రణాళిక చేసుకుని సహకరించాలని కోరారు.



| S.No | Route of approach of Heavy vehicles | Diversion Point/End point of plying | Diversion / Suggested route |
|---|---|---|---|
| 1 | Ghatkesar → Chengicherla → Boduppal → Peerzadiguda → Uppal → LB Nagar | HMDA Bhagayath, Uppal at Mehfil Hotel. | HMDA Bhaghayath → Nagole → L.B.Nagar. |
| 2 | LB Nagar → Uppal → Ghatkesar or Taranaka. | U Turn at Nagole Metro Station | Nagole Metro Station → HMDA Bhgayath → Toyota U Turn → Bouduppal → Chengicherla → Ghatkesar (or) IOCL Cherlapally → Tarnaka |
| 3 | Tarnaka → Uppal → Ghatkesar or LB Nagar. | Habsiguda X Road | Nacharam → NFC Rotary → IOCL Cherlapally → Chengicherla → Ghatkesar (or) Boudppal → HMDA Bhagayath → Nagole → L.B.Nagar. |
| 4 | Ramanthapur → Uppal → [illegible] | Street No 8 | Habsiguda X Roads → [illegible] |

## నీట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 2 మీడియా టుడే**



:నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.శనివారం జిల్లా ఎస్ పి తో కలిసి నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని సంబం ధిత అధికారులకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య–ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియ మించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# కన్నుల పండుగగా కళ్యాణలక్ష్మి

**- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా 02/05/26 మీడియా టుడే** త్రిపురారం మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం చెక్కులు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.పేద కుటుంబాల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని,ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కృషి జరుగుతోందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మండలంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని 85 మంది లబ్ధిదారులకు 8,509,860 / రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి ఉషాదీ ముబారక్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పెళ్లిళ్లు గౌరవప్రదంగా జరిగేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎన్నో కుటుంబాలకు సంతోషం నింపుతున్నాయని అన్నారు.ప్రతి పేద కుటుంబం కలల పెళ్లి జరగాలని , ఎవరికీ ఆర్థిక ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ఈ పథకాలను అందిస్తోందన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మాపెళ్లిళ్లలో ఆర్థిక సహాయం అందించి మాకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డికి , ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రజా ప్రతినిధులు , మాజీ ప్రజా ప్రతినిధులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , రెవెన్యూ అధికారులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కన్నుల పండుగలా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం త్రిపురారం మండలంలోని పేద కుటుంబాలకు ఆనందం నింపింది.సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేదల జీవితాలకు అండగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## రోడ్డు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి
## కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,మే 2:**



సంగారెడ్డి పట్టణంలోని ఈద్గా నుంచి రాజంపేట వయా ఫిల్టర్ బెడ్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను కాంగ్రెస్ ననాయకుడు కూన సంతోష్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా మంచి నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా పనులు ఉండాలని సూచించారు.ఈ రోడ్డు నిర్మాణానికి హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ.2 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక ప్రజలు కూడా ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను విన్నవించారు.

# రేగొండలోజిల్లా యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్

**భూపాలపల్లి/రేగొండ మీడియా టుడే మే2**




జిల్లాలోని రేగొండ మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ పాణి ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయిల క్రాంతి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, శాయంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాధు నాగరాజు, గణపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల మహేష్ గౌడ్,ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రస ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ముదమల్ల నరేష్,సోషల్ మీడియ ఇంచార్జ్ మొలుగూరి శ్రీను,నారాయణపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గణపాక కోటి, పోచంపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కాడారి అమరేందర్, యూత్ నాయకులు తనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాలలో మహిళలను వేధించరాదు

**- షీ టీం ఎస్సై పూలబాయి**

**- నారాయణఖేడ్లో కూలీలకు షీ టీం అవగాహన**



**నారాయణఖేడ్:** పని ప్రదేశాలలో మహిళా కూలీలపై వేధింపులు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఎస్ఐ పూలబాయి హెచ్చరించారు. నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద లేబర్ అడ్డాలో కూలీలకు షీ టీం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు తులసిరామ్, చాంగు బాయి, పోలీసు సిబ్బంది ఉన్నారు

## నాందేడ్ల భాస్కర్ రావు కు ఘన నివాళి

**అంబర్ పేట మే 02 (మీడియా టుడే) :**



మాజీ సీఎం స్వర్గీయ నాందేడ్ల భాస్కర్ రావు సంస్మరణ సభ శనివారం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్లా నారాయణస్వామి, తొలుపునూరి కృష్ణాగౌడ్, ఎస్.హరినాథ్ రెడ్డి, దిలీప్ కుమార్ నేత, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొని నాందేడ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాస్కర్ రావు కుమారుడు, ఏపీ రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ రావు కుటుంబ సభ్యులను వారు ఈ సందర్భంగా పరామర్శించారు.

## బస్సు ప్రారంభం

**రాయికల్–మీడియా టుడే–మే 2:**



జగిత్యాల నుండి రాయికల్ మీదుగా ధావనపల్లి వరకు ఆర్టీసీ అధికారుల సహకారంతో శనివారం బస్సు ప్రారంభించారు. సంవత్సరాల క్రితం నిలిపి వేసిన బస్సు పునఃప్రారంభించారు. ఈ బస్సు ప్రారంభంతో వస్తాపూర్, ధర్మాజీపేట, ధావనపల్లి, కట్కాపూర్, కైరిగూడెం, ఆల్యానాయక్ తండా, ట్లవాయి గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పరామర్శ



**రాయికల్–మీడియా టుడే–మే 2:** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొంతల ఆదిరెడ్డి తల్లి బొంతల భూమక్క ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నాయకులు కోల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, అంజా గౌడ్, తిరుపతి గౌడ్, సిరిపురపు సత్తయ్య, తంగేళ్ల రమేష్, జానా స్వరూప గోపి, వంగరి సురేష్, వెంకన్న, శరత్, శేఖర్, సత్తయ్య తదితరులున్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 2 మీడియా టుడే**

వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగడి ప్రాంతంలో గల టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికల)లో ఏర్పాటు చేసిన నీట్ (చీజుజు) పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షల నిర్వహణ తీరును, అభ్యర్థులకు కల్పించిన కనీస వసతులను మరియు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలులో ఉందని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103